**పీబీ సర్క్యులర్: 1/2024** **(జిల్లా స్థాయి కమిటీల వరకు)**

# భారత విప్లవోద్యమ ప్రస్తుత పరిస్థితి-మన కర్తవ్యాలు

**ముందుమాట**

2007 నాటి ఐక్యతా కాంగ్రెస్ అనంతర 14 యేళ్ల కాలపు దేశవ్యాప్త విప్లవోద్యమ కృషినంతటిని సమీక్షించి మన కేంద్రకమిటీ (సీసీ) 2020 డిసెంబర్ లో రాజకీయ నిర్మాణ సమీక్ష (పీఓఆర్)ను రూపొందించింది. దేశవ్యాప్త విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజలో ఉందని, ఆ స్థితిని అధిగమించి విప్లవోద్యమాన్ని పురోగమింపజేయడమే మన ప్రధాన లక్ష్యమని పీఓఆర్ స్పష్టం చేసింది. విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజలో ఉన్న స్థితిలో ఐక్యతా కాంగ్రెస్ రూపొందించిన తక్షణ, ప్రధాన, కేంద్ర కర్తవ్యాన్ని మార్చి నూతన తక్షణ, ప్రధాన, కేంద్ర కర్తవ్యంతో పాటు రాజకీయ, నిర్మాణ, సైనిక, ఐక్యసంఘటన, పట్టణ కర్తవ్యాల్ని మన కేంద్రకమిటీ రూపొందించింది. కేంద్రకమిటీ రూపొందించిన రాజకీయ నిర్మాణ సమీక్ష ఆధారంగా గత 3½ సంవత్సరాలుగా తాత్కాలిక వెనకంజను అధిగమించడానికి రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి కొనసాగిస్తూ వచ్చాం.

2018 నుండి భారత విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజలో కొనసాగుతున్న స్థితిలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు 2022 వరకు విప్లవ ప్రతిఘాతక సమాధాన్ దాడిని, 2022 చివరి నుండి విప్లవ ప్రతిఘాతక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకపు దాడిని కొనసాగిస్తూ వచ్చాయి. ఈ వ్యూహాత్మక పథకంలో భాగంగానే 2024 జనవరి నుండి దేశవ్యాప్త ఉద్యమ సమూల నిర్మూలనకు 'కగార్' నిర్ణయాత్మక యుద్ధం మొదలై కొనసాగుతోంది. 2005 నుండి దేశవ్యాప్త విప్లవోద్యమ నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న విప్లవ ప్రతిఘాతక యుద్ధంలో ప్రతి సంవత్సరము ఉద్యమ ప్రాంతాల్లో వేలాది బలగాలను అదనంగా మోహరించి కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థను విస్తరిస్తూ–బలోపేతం చేసుకుంటూ అన్ని రంగాల్లో బహుముఖ దాడిని తీవ్రతరం చేస్తూ వచ్చాయి. సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకంతో ఈ దాడిలో మౌలిక మార్పు వచ్చింది. ఆనాటికి దాదాపు 2 దశాబ్దాలుగా తాము కొనసాగిస్తూ వచ్చిన విప్లవ ప్రతిఘాతక యుద్ధంలో వచ్చిన ఫలితాలను అంచనా వేసుకుని అన్ని రంగాల్లో బలహీనపడిన విప్లవోద్యమాన్ని కోలుకోవడానికి అవకాశం ఇవ్వకుండా సమూలంగా నిర్మూలించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకున్నాయి. దాన్ని వెన్నంటి కగార్ దాడిలో ప్లాటూన్, కంపెనీ, బెటాలియన్ సంఖ్యలో కేంద్రీకరించిన మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాలను నిర్మూలించడానికి, ముఖ్యంగా సీసీ, ఎస్.జడ్.సీ. నాయకత్వాన్ని నిర్మూలించడానికి పెద్దయెత్తున కిరాయి పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలను మోహరించి దాడి చేయగలిగే విధంగా దాడి స్వభావంలో మార్పు వచ్చింది. దీనికి తోడు పట్టణాల్లో, మైదానాల్లో ప్రజా

ఉద్యమాలపై, ప్రజాసంఘాలపై కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ఐఏ తదితర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో పాటు ఇతరత్రా సాయుధ బలగాలను ఉపయోగించి పెద్దఎత్తున దాడులు చేస్తున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్య సంఘటనలు చేసే రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిలో తీవ్రమైన ఆటంకాలు, ప్రమాదాలు మరింత పెరిగాయి. ఈ స్థితిలో తాత్కాలిక వెనకంజను అధిగమించి విప్లవోద్యమాన్ని పురోగమింపచేయడానికి మన రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి అనేక పరిమితులలో బలహీనంగా సాగింది. అందుకే విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజ స్థితిలోనే కొనసాగుతోంది. ఈ వస్తుగత, స్వీయాత్మక స్థితిని గమనంలో ఉంచుకుని గత $3\frac{1}{2}$ సంవత్సరాల కాలపు ఉద్యమ కృషిని సమీక్షించుకుందాం. అంతర్జాతీయంగా, దేశీయంగా విప్లవానికి అనుకూలంగా ఉన్న వస్తుగత స్థితిని సద్వినియోగం చేసుకోవాలంటే కేవలం గత $3\frac{1}{2}$ సంవత్సరాల కాలపు విప్లవ కృషిని సమీక్షించడానికే పరిమితం కాకుండా విప్లవోద్యమం గడ్డు స్థితికి నెట్టబడ్డ కాలం నుండి పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల్లో కొనసాగుతున్న లోపాలను, బలహీనతలను, పరిమితులను సమీక్షించి సరిదిద్దుకోవడం అత్యంత ముఖ్యమైనదవుతుంది. అందుకే ఈ సర్క్యులర్ లో గత సమీక్షల ఆధారంగా దీర్ఘకాలంగా విప్లవోద్యమం ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన రాజకీయ, నిర్మాణ, సైనిక సమస్యలను కూడా పేర్కొన్నాం. విప్లవ ప్రతిఘాతక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకంలో భాగంగా సాగుతున్న కగార్ దాడితో తాత్కాలిక వెనకంజలో వున్న విప్లవోద్యమం తీవ్రమైన ప్రతికూలతలకు నెట్టబడుతోంది. ఈ స్థితిలో భారత విప్లవోద్యమం దెబ్బతినిపోకుండా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలను, దేశవ్యాప్త విప్లవోద్యమాన్నీ కాపాడుకునేందుకు మనం తగిన రాజకీయ కర్తవ్యాలను, రాజకీయ, సైనిక ఎత్తుగడలను రూపొందించుకోవాల్సిన అవసరం ముందుకు వచ్చింది. ఈ స్థితిలో పీబీ ఈ సర్కులర్ ను రూపొందిస్తోంది.

**నోట్ :**

ఈ సర్క్యులర్ లో రాష్ట్ర కమిటీ/రాష్ట్ర స్థాయి కమిటీ అని రాసిన దగ్గర దాన్ని స్పెషల్ ఏరియా కమిటీ (ఎస్ఏసీ), స్పెషల్ జోనల్ కమిటీ (ఎస్.జెడ్.సీ.), రాష్ట్రకమిటీ (ఎస్.సీ.)గా అర్థం చేసుకోవాలి. అలాగే జిల్లా కమిటీ/జిల్లా స్థాయి కమిటీ అని రాసిన దగ్గర జోనల్ కమిటీ (జెడ్.సీ.), డివిజనల్ కమిటీ (డీవీసీ), జిల్లా కమిటీ (డీసీ), కంపెనీ పార్టీ కమిటీ (సీవైపీసీ) అని అర్థం చేసుకోవాలి. ఏరియా స్థాయి కమిటీలు అంటే ఏరియా కమిటీ (ఏసీ), ప్లాటూన్ పార్టీ కమిటీ (పీపీసీ)అని అర్థం చేసుకోవాలి.

**డియర్ కామ్రేడ్స్,**

కేంద్ర రాజకీయ నిర్మాణ సమీక్ష (2020) రూపొందించిన కర్తవ్యాలను అనుసరించి దేశవ్యాప్తంగా గత 3½ సంవత్సరాలు పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలు తాత్కాలిక వెనకంజలోని విప్లవోద్యమాన్ని పురోగమింపజేయడానికి రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిని కొనసాగించాయి. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక యుద్ధాన్ని సాహసోపేతంగా ప్రతిఘటిస్తూ కేంద్రకమిటీ సభ్యుల నుండి విప్లవ ప్రజానీకం వరకు 683 మంది అమరులయ్యారు. వీరిలో 190 మంది మహిళలు. విప్లవోద్యమ పురోగమనం పట్ల అచంచల విశ్వాసంతో వారు చేసిన కృషి మనకు నిరంతర ప్రేరణనందిస్తుంది. వారు చేసిన కృషిలోని నూతన అనుభవాలు మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి. అమరుల ఆదర్శాలను ప్రేరణగా తీసుకుని విప్లవోద్యమ పురోగమనానికి కృషి చేద్దాం.

**ఈ కాలంలో మనం చేసిన కృషి (వర్క్)లోని సకారాత్మక అంశాలు (పాజిటివ్స్)**

తాత్కాలిక వెనకంజలో వున్న విప్లవోద్యమ స్థితిని అధిగమించి పురోగమింపచేయటానికి పార్టీని సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా సంఘటితం చేసుకోవడాన్ని కీలకంగా ఎంచి మన కేంద్రకమిటీ 2019 పార్టీ వార్షికోత్సవ సందేశంలో యావత్తు పార్టీకి పిలుపునిచ్చింది. అన్ని రాష్ట్రాలకు ఈ పిలుపును ఒకేసారి అందించలేని స్థితిలో, ఈ పిలుపును అందుకున్నప్పటి నుండి రెండు సంవత్సరాల పాటు తమ తమ రాష్ట్రాల్లో ఈ క్యాంపెయిన్ ను కొనసాగించాల్సిందిగా సీసీ నిర్దేశించింది. అప్పటి నుండి ఇప్పటి వరకు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఈ క్యాంపెయిన్ కొనసాగుతూనే ఉంది.

ఈ క్యాంపెయిన్ లో భాగంగా సీసీ విడుదల చేసిన రాజకీయ నిర్మాణ సమీక్ష ద్వారా తగ్గిన ఉద్యమ బలానికి అనుగుణంగా కేంద్ర కర్తవ్యంతో పాటు ఇతర తక్షణ కర్తవ్యాలను మార్చుకున్న విషయం పట్ల స్పష్టత కలిగించే, తమ తమ రాష్ట్రాల్లో ఉద్యమ స్థితిని అంచనా వేసుకుని నూతన కర్తవ్యాలను రూపొందించుకునే కృషి కొనసాగింది. సీసీ విడుదల చేసిన భారతదేశ ఉత్పత్తి సంబంధాల్లో మార్పులు-మన రాజకీయ కార్యక్రమం (కేంద్ర ఎంఓపీ డాక్యుమెంట్), భారతదేశంలో కుల సమస్య-మన దృక్పథం, భారతదేశంలో జాతుల సమస్య-మన దృక్పథం డాక్యుమెంట్లు అందిన చోట వ్యక్తిగత అధ్యయనం, క్లాసులు, చర్చలు కొనసాగుతున్నాయి. వీటి ఆధారంగా మారిన సామాజిక పరిస్థితుల్లో వర్గపోరాటాన్ని నడపడంలో యావత్తు పార్టీకి స్పష్టత కల్పించే కృషి కొనసాగుతోంది.

ఈ క్యాంపెయిన్ లో పార్టీ సభ్యత్వ పెంపు కార్యక్రమం కొనసాగుతోంది. ఉద్యమ అవసరాల రీత్యా గ్రామ పార్టీ కమిటీ, ఏరియా కమిటీ నుండి మొదలుకుని సీసీ వరకు కొంతమంది కొత్త సభ్యులు ప్రమోట్ అయ్యారు.

ఉద్యమ ప్రాంతాలంతటా కార్పెట్ సెక్యూరిటీ విస్తరిస్తూ-సంఘటితపడుతున్న స్థితిలో స్థానిక స్థాయిలో ప్రజలకు వర్గపోరాటంలో-గెరిల్లాయుద్ధంలో నాయకత్వాన్ని అందించడానికి స్థానిక

పార్టీ సెల్స్, గ్రామ పార్టీ కమిటీల (జీపీసీ) పని విధానంలో మార్పులు తెస్తున్నాం. వాటి నుండి వృత్తి విప్లవకారులను (పీఆర్) ఎదిగించుకుంటున్నాం. లోకల్ ఆర్గనైజేషనల్ స్క్వాడ్స్ (ఎల్ఓఎస్) లో వున్న సీనియర్ పార్టీ సభ్యులను పీఆర్ లుగా ఆ ప్రాంతాల్లోకి పంపుతున్నాం. ఏరియా కమిటీ సభ్యుల నాయకత్వంలో 1+1, 1+2 టీములు, సివిల్ టీములు వెళ్లి పని చేస్తున్నాయి. స్థానిక పార్టీ సెల్, జీపీసీల నుండి ఎదిగి వచ్చిన పీఆర్లతో సబ్ ఏరియా పార్టీ కమిటీల నిర్మాణం మొదలైంది. ఈ అనుభవాల్లో అత్యధికం డీకేకు సంబంధించినవేనైనా, ఏఓబీ, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో కూడా ఈ అనుభవాలు వస్తున్నాయి.

దేశవ్యాప్తంగా అటవీ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో పార్టీ యూనిట్లు వున్న ప్రతి చోటా, ప్రజాసంఘాలు వున్న ప్రతి చోటా సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా ప్రచార, ఆందోళనా కార్యక్రమాలు సాగుతున్నాయి. తరతమ మోతాదుల్లో విశాల ప్రజానీకం ఎదుర్కొంటున్న దైనందిన, మౌలిక సమస్యలపై బహిరంగ, చట్టబద్ధ పోరాట, నిర్మాణ రూపాలను ఉపయోగించుకుని వారిని ప్రజాపోరాటాల్లో కదిలించే కృషి (వర్క్) కొనసాగుతోంది. అటవీ ప్రాంతాల్లో సామ్రాజ్యవాద, సీబీబీ, భూస్వామ్య వ్యతిరేక – కార్పొరేటీకరణ, సైనికీకరణ వ్యతిరేక పోరాటంలో ప్రజాపునాదిపై ఆధారపడి వేలాది మంది ప్రజలను కదిలించే కృషి కొనసాగుతోంది. బ్రాహ్మణీయ హిందుత్వ ఆర్ఎస్ఎస్–బీజేపీ ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రచార, ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మిత్రశక్తులతో కలిసి వివిధ ఐక్యసంఘటన వేదికల్ని ఏర్పాటు చేసే కృషి సాగుతోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెరిపి లేకుండా అటవీ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ప్రజాసంఘాలపై విప్లవ ప్రతిఘాతక దాడులు కొనసాగిస్తున్నప్పటికీ, మనల్ని ఒంటరి చేసి దెబ్బతీయడానికి నిరంతర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఈ కాలంలో మనం చేసిన ప్రచార–ఆందోళన, పోరాట కృషి, మిత్ర శక్తులను కలుపుకుని చేసిన ఐక్యసంఘటన కృషి శత్రుదాడిని విఫలం చేయడానికి, విప్లవోద్యమాన్ని పురోగమింపచేయడానికి బలమైన ఆధారంగా నిలుస్తుంది.

ఈ కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించిన విప్లవ ప్రతిఘాతక యుద్ధాన్ని విఫలం చేసేందుకు, ఓడించేందుకు మన పీ.ఎల్.జీ.ఏ. బలగాలు శత్రు సాయుధ బలగాలపై డెలిబరేట్ ఆంబుష్ లు, అపార్చునిటీ ఆంబుష్ లు, స్నైపర్ చర్యలు, బూబీట్రాప్–రిమోట్ చర్యలు, సాబొటేజ్ చర్యలు, ఇన్ఫార్మర్ల నిర్మూలన, ప్రజా శత్రువులైన హిందుత్వ, బూర్జువా రాజకీయ నాయకుల నిర్మూలన, పోలీసు క్యాంపులపై ఇంప్రూవైజ్డ్ ఆర్టిలరీతో షెల్లింగ్ చేయడం, స్పైక్ హోల్స్ అమర్చడం, శత్రు ఎయిర్ స్ట్రైక్ ను తిప్పికొట్టిన చర్య వగైరా గెరిల్లాయుద్ధ ఎత్తుగడలను ఉపయోగించి ఉద్యమ ప్రాంతాల్లో శక్తిమేరకు గెరిల్లాయుద్ధాన్ని సాగించాయి. ఈ కాలంలో మనం 669 గెరిల్లా చర్యలు నిర్వహించాం. ఇందులో 261 మంది పోలీసులను నిర్మూలించి, 516 మంది పోలీసులను గాయపరిచాం. శత్రువు నుండి 25 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం.

ప్రజల, ప్రజా మిలిషియా క్రియాశీల భాగస్వామ్యంతో దండకారణ్యం (డీకే), బిహార్–ఝార్ఖండ్ (బీజే), తూర్పు బిహార్–ఈశాన్య ఝార్ఖండ్ (తూ.బి.–ఈ.ఝా.)లలో గెరిల్లాయుద్ధం మన శక్తిమేరకు సాగుతోంది. ఒడిశా (ఓఎస్), మహారాష్ట్ర–మధ్యప్రదేశ్–ఛత్తీస్ గఢ్ (ఎంఎంసీ)లలో చెదురుమదురుగా గెరిల్లా యుద్ధ చర్యలు సాగుతున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సివిల్, మిలిటరీ సప్లైలను, ఆర్థిక వనరులను అడ్డుకుంటూ వీలైనంత త్వరలో విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి వేగిరపడుతుంటే, వాటి దుష్ట లక్ష్యం నెరవేరకుండా ఈ యుద్ధాన్ని పొడిగించగలుగుతున్నాం (డ్రాగ్ ఆన్). ప్రజలపై ఆధారపడి సివిల్, మిలిటరీ సప్లైలను, ఆర్థిక వనరులను సమీకరించుకుంటూ గెరిల్లాయుద్ధాన్ని కొనసాగిస్తున్నాం. కార్పెట్ సెక్యూరిటీ మధ్య గెరిల్లాయుద్ధాన్ని సాగించే ఎత్తుగడలను అభివృద్ధి చేసుకుంటున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న 'కగార్' దాడిని విఫలం చేయడానికీ, ఓడించడానికీ ఈ సకారాత్మక అంశాలు ఆధారంగా నిలుస్తాయి.

**ఈ కాలంలో మన కృషిలోని ప్రధాన నకారాత్మక అంశాలు (నెగెటివ్స్)**

2021 జనవరి నుండి ఇప్పటి వరకు నాయకత్వపరంగా పార్టీకి తీవ్ర నష్టాలు జరిగాయి. అనారోగ్యాలతో నలుగురు కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ లక్ష్మ, అంబర్, సాకేత్, ఆనంద్, శత్రుదాడిలో కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ దీపక్ అమరులయ్యారు. 9 మంది కామ్రేడ్స్ (కామ్రేడ్స్ కిషన్, షీలా, కంచన్, క్రిష్ణమూర్తి, మంగ్తూ, జస్పాల్, మోహిత్, జనార్ధన్, కిషోర్) అరెస్టయ్యారు. మన పార్టీ పంథాపై దాడి చేస్తూ, పార్టీ ఆచరణపై దుమ్మెత్తి పోస్తూ, పార్టీ విచ్ఛిన్నకులుగా మారిన కేంద్రకమిటీ సభ్యులు కోబాడ్ ఘేండీ, బచ్చాప్రసాద్ సింగ్ లను పార్టీ నుంచి బహిష్కరించాం. ప్రస్తుతం తూర్పు రీజియన్ లో ..... మంది, మధ్య రీజియన్ లో ..... మంది మాత్రమే మిగిలారు. దీంతో ఉత్తర, దక్షిణ రీజియన్లను సీసీ ప్రత్యక్షంగా గైడ్ చేయలేని స్థితి, తూర్పు, మధ్య రీజియన్ల మధ్య సమన్వయం లేని స్థితి, దేశవ్యాప్త విప్లవోద్యమాన్ని సమన్వయించి నడపలేని స్థితి నెలకొంది.

ఈ కాలంలో అనారోగ్యాలతో, శత్రు దాడులలో రాష్ట్రకమిటీ కామ్రేడ్స్ 9 మంది (కామ్రేడ్స్ పవన్, నర్మద, రూపేష్, గౌతం పాశ్వాన్, అజిత్ ఉరావ్, చండీ సర్కార్, సంజయ్ గంఝూ, ఎల్.ఎస్.ఎన్. మూర్తి, దామ) అమరులయ్యారు. 12 మంది కామ్రేడ్స్ (ఏఓబీలో మహేందర్, డీకేలో వేంగు, బీజే, తూర్పు బిహార్–ఈశాన్య ఝార్ఖండ్ ల్లో అజయ్ కాన్హూ, ప్రద్యుమ్న శర్మ, సందీప్, సునీల్, జయ, మరొకరు, పశ్చిమ బంగాల్ లో ముక్తి, మరొకరు, కేరళలో సంతోష్, రఫి) అరెస్టయ్యారు. నలుగురు (ఏఓబీలో కృష్ణ, డీకేలో గిరిధర్, బీజే, తూర్పు బిహార్–ఈశాన్య ఝార్ఖండ్ లో ఇద్దరు) సరెండర్ అయ్యారు. ఈ కాలంలో జిల్లా, ఏరియా, జీపీసీ, స్థానిక పార్టీ సెల్ సభ్యులు గణనీయమైన సంఖ్యలో అమరులయ్యారు, అరెస్టయ్యారు, సరెండరయ్యారు. వీటన్నింటి వల్లా కేంద్రకమిటీ నుండి ఏరియా స్థాయి వరకు, జీపీసీ–పార్టీ సెల్స్ వరకు పార్టీ కమిటీలు సంఖ్యాపరంగా, శక్తి–సమర్థతల పరంగా సాపేక్షికంగా బలహీనపడ్డాయి.

గత $3\frac{1}{2}$ సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక దాడిలో

నష్టపోకుండా ఉండేలా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాలు తమ పని పద్ధతులను మార్చుకోలేకపోయాయి. ఫలితంగా ఈ కాలంలో శత్రు దాడుల్లో మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాలు సాపేక్షికంగా ఎక్కువ సంఖ్యలో నష్టపోయాయి. యుద్ధంలో వీలైన మేరకు స్వీయాత్మక బలగాలను కాపాడుకోవడం, వీలైనంత ఎక్కువగా శత్రు బలగాలను నిర్మూలించడం సరైన యుద్ధ నిర్వహణ పద్ధతి. దానికి భిన్నంగా ఈ $3\frac{1}{2}$ ఏళ్ల కాలంలో శత్రుదాడిలో (ఎన్ కౌంటర్లలో, బూటకపు ఎన్ కౌంటర్లలో) 439 మంది (ఇందులో సీసీ సభ్యులు ఒకరు, ఎస్.ఏ.సీ./ఎస్.జడ్.సీ. సభ్యులు ముగ్గురు, ఆర్.సీ. సభ్యులు ఒకరు, జడ్.సీ./డీవీసీ సభ్యులు 33 మంది) స్వీయాత్మక బలగాలను, 215 ఆయుధాలను కోల్పోయాం. ఈ కాలంలో దేశవ్యాప్తంగా కొనసాగుతున్న బహిరంగ ప్రజా పోరాటాలను తాత్కాలిక వెనకంజను అధిగమించడానికి మంచి వనరుగా ఉపయోగించుకోవడంలో తగిన ఫలితాలు సాధించలేకపోయాం. డీకేలో గత 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న సామ్రాజ్యవాద, సీబీబీ, భూస్వామ్య వ్యతిరేక, కార్పొరేటీకరణ, సైనికీకరణ వ్యతిరేక పోరాటాన్ని ఉపయోగించుకుని పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల్ని సంఘటితం చేసుకోవడానికి సీసీ, ఎస్.జెడ్.సీ. సభ్యులందరూ కేంద్రీకరించి క్యాంపెయిన్ గా కృషి చేయలేదు. తరతమ మోతాదుల్లో ఈ రెండు లోపాలు, బలహీనతలు దేశవ్యాప్తంగా కొనసాగాయి. ఈ రెండు ఈ కాలపు ప్రధాన నకారాత్మక అంశాలు (నెగెటివ్స్). వీటితో పాటు దీర్ఘకాలంగా విప్లవోద్యమంలో కొనసాగుతున్న బలహీనతలను చెప్పుకుందాం. వీటిని మార్చుకోవడం ద్వారానే సాపేక్షికంగా దీర్ఘకాలం పట్టినప్పటికీ విప్లవానికి అనుకూలంగా పెంపొందుతున్న వస్తుగత స్థితిని సద్వినియోగం చేసుకుని తాత్కాలిక వెనకంజను అధిగమించగలుగుతాం.

**విప్లవోద్యమం ఎదుర్కొంటున్న రాజకీయ, నిర్మాణ, సైనిక సమస్యలు**

2020 డిసెంబర్ లో మన సీసీ కేంద్ర పీఓఆర్ ను రూపొందించినప్పుడే తాత్కాలిక వెనకంజ స్థితిని అధిగమించడానికి సాపేక్షికంగా ఎక్కువ కాలమే పడుతుందని అంచనా వేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక యుద్ధంతో మనం చేసే రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి ఈ 3½ సంవత్సరాల కాలంలో తీవ్రమైన ఆటంకాలను, ప్రమాదాలను ఎదుర్కొంటూ పరిమితంగా, బలహీనంగా సాగింది. అందుకే విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజ స్థితిలోనే కొనసాగుతోంది. దీనికి స్వీయాత్మక కృషిలోని లోపాలు, బలహీనతలు, పరిమితులు, శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక దాడి కారణాలుగా ఉన్నాయి. వీటి కారణంగానే 2012 నాటికి విప్లవోద్యమం గడ్డు స్థితికి, 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు నెట్టబడింది.

గత $3\frac{1}{2}$ సంవత్సరాల కాలంగా శత్రుదాడిలో మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్య సంఘటనలు రాశిలోనూ, వాసిలోనూ గణనీయంగా బలహీనపడ్డాయి. ఈ స్థితిలో సీసీ, రాష్ట్ర కమిటీలు అవసరమైన పాలసీలను, తీర్మానాలను రూపొందించినప్పటికీ అవి సకాలంలో దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు అందించినా వివిధ స్థాయిల నాయకత్వ కామ్రేడ్స్ అమరత్వాల, అరెస్టుల ఫలితంగా, ప్రజాపునాది బలహీనపడిన ఫలితంగా, మారుతున్న పరిస్థితికి తగిన ఎత్తుగడలు

రూపొందించుకోవడంలోని లోపాల ఫలితంగా వాటిని తమ ప్రాంతాల ఉద్యమ స్థితికి తగినట్లుగా అన్వయించడంలో పరిమితి, బలహీనత కొనసాగుతున్నది. దేశవ్యాప్తంగా అన్నిరంగాల్లో మనం పరిమితంగానే పనిచేసే స్థితి నెలకొంది. విప్లవోద్యమం మరింతగా బలహీనపడిన స్థితిలో 2020 నాటి కేంద్ర పీఓఆర్ లో రూపొందించుకున్న కొన్ని కర్తవ్యాలను సాధించలేని స్థితి ఏర్పడింది. అందుకే ఇక్కడ పేర్కొంటున్న లోపాలను, బలహీనతలను, పరిమితులను సాపేక్షికమేనని అర్థం చేసుకోవడం అవసరం.

2020 డిసెంబర్ రాజకీయ నిర్మాణ సమీక్షలో తాత్కాలిక వెనకంజలో వున్న విప్లవోద్యమ స్థితిని అధిగమించడం కోసం "పార్టీ సైద్ధాంతిక, రాజకీయ పునాదిని ప్రగాఢం చేస్తూ నిర్మాణపరంగా సంఘటితం చేసుకోవడం; ప్రజాపునాదిని పెంచుకోవడానికి వర్గ పోరాటాల్ని తీవ్రతరం చేయడం; పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల్ని సంఘటితం చేసుకోవడం; నాయకత్వాన్ని, కాడర్లను, పీ.ఎల్.జీ.ఏ. బలగాలను కాపాడుకోవడం, శక్తి మేరకు గెరిల్లా యుద్ధాన్ని సాగించడం అనేది ప్రస్తుత మన కార్యాచరణ దిశగా ఉంటుంది" అని చెప్పుకున్నాం. ఈ 3½ సంవత్సరాల కాలంలో ఈ దిశలో మన కార్యాచరణ బలహీనంగా ఉంది.

మన దేశ అర్ధవలస-అర్ధభూస్వామ్య సామాజిక వ్యవస్థలో గత 7½ దశాబ్దాల కాలంలో గణనీయమైన మార్పులు జరిగినప్పటికీ ఈ వ్యవస్థ మౌలికంగా మారలేదని 'భారతదేశంలో ఉత్పత్తి సంబంధాల్లో మార్పులు-మన రాజకీయ కార్యక్రమం' డాక్యుమెంట్లో నిర్ధారణ చేసాం. అయితే సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలతో పాటు టెర్రెయిన్ మార్పులను, లోతట్టు గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగపు పట్టును, విస్తరణను దృష్టిలో పెట్టుకుని మన దేశాన్ని 7 కేటగిరిలుగా గుర్తించాం. ప్రస్తుతం మారిన సామాజిక పరిస్థితుల్లో వర్గ పోరాటాన్ని నడపడం కోసం పార్టీ యూనిట్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ఎంఓపీ డాక్యుమెంట్ ఆధారంగా ప్రాంతాలను వర్గీకరించుకుని, ఆయా ప్రాంతాలకు తగిన వర్గపోరాట కార్యక్రమాన్ని రూపొందించి, పార్టీ కాడర్లకు, ప్రజాసంఘాల సభ్యులకు స్పష్టత కల్పించే కృషి ఇపుడిపుడే మొదలైంది. సామాజిక మార్పుల్లో భాగంగా పీడిత సామాజిక సెక్షన్లు తమ ఆశల, ఆకాంక్షల సాధన కోసం దేశవ్యాప్తంగా స్పాంటేనియస్ గా ఉద్యమిస్తున్నారు. ఆ సెక్షన్లు లేవనెత్తే డిమాండ్లు ప్రజాస్వామిక, న్యాయోచిత డిమాండ్లే కాబట్టి వర్గ పోరాటంలో భాగంగా సామాజిక సమస్యలపై పోరాటాలు చేపట్టాలని నిర్ణయించుకున్నాం. కుల సమస్యపై, జాతుల సమస్యపై చేపట్టాల్సిన పోరాట కార్యక్రమం గురించి డాక్యుమెంట్లు విడుదల చేసాం. దేశవ్యాప్తంగా పాక్షిక సమస్యలపై, రాజకీయ సమస్యలపై స్పాంటేనియస్ గా బద్దలవుతున్న ప్రజా పోరాటాలపై మన పార్టీ ఎక్కడికక్కడ అన్ని స్థాయిల్లో చొరవగా స్పందించి వాటిని సంఘటిత ఉద్యమాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కేంద్ర పీఓఆర్ లో రాసుకున్నాం. బహిరంగ-రహస్య, చట్టబద్ధ-చట్టవ్యతిరేక పోరాటాలను సమన్వయించి వర్గపోరాటాన్ని నడపాలనుకున్నాం. పార్టీ డాక్యుమెంట్ల (సీసీ పీఓఆర్, ఎంఓపీ, కులసమస్య, జాతుల సమస్య) అధ్యయనం, చర్చలు, వాటి ఆధారంగా

ఆయా రాష్ట్రాల ఉద్యమ స్థితి/బలం ఆధారంగా వర్గ పోరాట పెంపుదలకు పరిమిత కృషి సాగుతోంది. దీనికి కారణం ఆయా రాష్ట్రాల సామాజిక పరిస్థితుల అధ్యయనంలో, బహిరంగ–రహస్య, చట్టబద్ధ–చట్ట వ్యతిరేక పోరాటాల నిర్వహణ కోసం రాజ్యాంగాన్ని–చట్టాలను అధ్యయనం చేసి పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలకు స్పష్టత కలిగించడంలో, వాటిని తర్ఫీదు చేసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర, జిల్లా కమిటీలు చేసే రాజకీయ, నిర్మాణ కృషి పరిమితంగా ఉంది.

దేశంలో సామ్రాజ్యవాద ప్రపంచీకరణ మొదలైన తర్వాతి నుండి దళితులు, ఆదివాసులు, మహిళలు తమ సెక్షనల్ సమస్యలపై స్పాంటేనియస్ గా పోరాటాలు చేస్తూనే ఉన్నారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సెక్షన్లతో పాటు మత మైనారిటీలు వేర్వేరు రూపాల్లో పోరాటాలు చేస్తున్నారు. ఈ పోరాటాలన్నీ వర్గపోరాటంలో భాగమే. దేశవ్యాప్తంగా పార్టీ బలహీనపడ్డ కారణంగా ఈ పోరాటాలను తాత్కాలిక వెనకంజ స్థితిని అధిగమించడానికి మంచి వనరుగా ఉపయోగించుకోలేకపోతున్నాం. ఈ పోరాటాలకు సైద్ధాంతిక గైడెన్స్ గా ప్రధానంగా పోస్ట్ మాడర్నిజం, అంబేద్కరిజం ఉన్నాయి. ఈ పోరాటాల్లో చాలా వాటికి సామ్రాజ్యవాద, సీబీబీ ప్రాయోజిత ప్రభుత్వేతర సంస్థలు (ఎన్.జీ.ఓ.లు), కొన్ని చోట్ల సామాజిక సంఘాలు, రివిజనిస్టు, బూర్జువా పార్టీలు కూడా నాయకత్వం వహిస్తున్నాయి. ఫలితంగా ఇవన్నీ చట్టబద్ధవాదానికి, సంస్కరణవాదానికి, ఆర్థికవాదానికి బలవుతున్నాయి. ఈ స్థితిలో సైద్ధాంతికంగా పోస్ట్ మాడర్నిజాన్ని ఎండగట్టడం, అంబేద్కరిజంలోని పరిమితిని సామరస్యపూర్వకంగా/ స్నేహపూరితంగా నచ్చజెప్పడం, ప్రజల సమరశీలతను పథకం ప్రకారం దెబ్బతీసే ఎన్.జీ.ఓ.ల కుట్రలను బహిర్గతపరచడం, ప్రజల్లో తలెత్తే చట్టబద్ధవాదానికి, సంస్కరణవాదానికి, ఆర్థికవాదానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక, రాజకీయ కృషి చేయడంలో మన వైపు తగిన కృషి సాగడం లేదు.

దళిత, ఆదివాసీ, వెనకబడిన తరగతుల్లో గణనీయమైన భాగంలో అంబేద్కరిజం తమ సమస్యల పరిష్కారానికి గైడెన్స్ నిచ్చే సిద్ధాంతమని, దాన్ని వెన్నంటి రాజ్యాంగం తమ ప్రయోజనాలను కాపాడుతుందని విశ్వసిస్తున్నారు. ఈ సెక్షన్లకు సంబంధించిన కొందరు మేధావులు, సీపీఎం మార్క్సిజాన్ని–అంబేద్కరిజాన్ని కలిపే లాల్–నీల్ జండాల సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చారు/తెస్తున్నారు. ఇందులోని లోపాలను ఎత్తిచూపేలా సహేతుకమైన సైద్ధాంతిక, రాజకీయ విమర్శతో పాటు వాటి ప్రభావానికి గురయినవారికి నచ్చజెప్పే పద్ధతిలో మన సైద్ధాంతిక, రాజకీయ కృషి సాగడం లేదు.

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా నిరంతర భావజాల/సైద్ధాంతిక, రాజకీయ, సాహితీ, సాంస్కృతిక రంగంలో వర్గ పోరాటాన్ని నడపడంతో పాటు అది దళితులపై, ఆదివాసులపై, మహిళలపై, మత మైనారిటీలపై, పీడిత జాతులపై, రాష్ట్రాల అధికారాలపై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా ఆ సెక్షన్లను సమీకరించి ప్రతిఘటించేలా సిద్ధం చేయలేకపోతున్నాం. రాజకీయ పోరాట కృషిలో ఇది మన పరిమితి.

2020లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతాంగం, ప్రత్యేకించి ఉత్తరాది రైతాంగం సంవత్సరం పాటు సాగించిన పోరాటాన్ని సమర్థించి, అందులో మనం పాల్గొన్నప్పటికీ ఆ పోరాటంలో కదిలే శక్తుల ఆధారంగా ఉత్తరరీజియన్ లో పార్టీలోకి నూతన శక్తులను సమీకరించడంలో వెనుకబడిపోయాం. అసోం, బంగాల్, ఉత్తరాదిలలో కొనసాగిన ఎన్.ఆర్.సీ., సీఏఏ వ్యతిరేక ఆందోళనల్లో మనం పాల్గొన్నప్పటికీ నూతన శక్తులను పార్టీలోకి సమీకరించుకున్నది పరిమితమే. డీకేలో గత 4 సంవత్సరాలుగా ప్రజాందోళనల్లో వేలాదిగా ప్రజలు కదులుతున్నప్పటికీ దాని ఆధారంగా పార్టీని కన్సాలిడేషన్ చేసుకున్నది పరిమితమే. ప్రత్యేక తెలంగాణ మలి దశ ఉద్యమ కాలంలో పార్టీని కన్సాలిడేట్ చేసుకున్నది చాలా తక్కువ.

ఒక్కమాటలో చెప్పాలంటే చట్టబద్ధ పోరాటాల్లో కదిలే వారందరి ద్వారా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలను బలోపేతం (కన్సాలిడేషన్) చేసుకునే దిశలో మన రాజకీయ, నిర్మాణ కృషి బలహీనంగా ఉంది.

చట్టబద్ధ, బహిరంగ పోరాటాలలో పాల్గొంటూనే వాటి పరిమితులను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసే, వారిని సమరశీల పోరాటాలకు సిద్ధం చేసే, అందులో భాగంగా పీ.ఎల్.జీ.ఏ.లోకి భర్తీ చేసే ప్రజాయుద్ధానికి సన్నద్ధం చేసే రాజకీయ, నిర్మాణ కృషి బలహీనంగా ఉంది. అటవీ ప్రాంతాల నుండి ప్రాకృతిక వనరులను దోచుకెళుతున్న సీబీబీని టార్గెట్ చేస్తూ నినాదాలు రూపొందించడంలో, ఆ పోరాటాలను సీబీబీ, సామ్రాజ్యవాద వ్యతిరేక, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలుగా అభివృద్ధి చేసే మన రాజకీయ కృషి బలహీనంగా ఉంది.

ప్రస్తుతం డీకేతో సహా దేశవ్యాప్తంగా స్థానిక స్థాయిలో వర్గపోరాటం బలహీనంగా ఉంది. స్థానిక స్థాయిలో పాత, కొత్త భూస్వామ్య దోపిడీ శక్తులకు, దుష్ట పెత్తందార్లకు, ప్రజా వ్యతిరేక తెగ పెద్దలకు, ఇతరత్రా దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా వర్గ పోరాటం బలహీనంగా సాగుతోంది. ప్రజల దైనందిన సమస్యలపై పోరాటాలు చేయడం తగ్గింది. మరోవైపు డీకేలో 40 యేళ్ల వర్గ పోరాటం ఫలితంగా లాభపడ్డ స్థానిక నిర్మాణాల నాయకత్వంలోని ఒక సెక్షన్ వర్గపునాది మారిపోయింది. వీళ్లే ఇప్పటికీ స్థానిక నిర్మాణాలకు నాయకులుగా ఉండడంతో స్థానిక దోపిడీ శక్తులతో వర్గ సామరస్య పద్ధతులను అనుసరిస్తున్నారు. ప్రజాపునాది బలహీనపడడానికి ఇది ముఖ్యమైన కారణం.

తెలంగాణ, ఏపీ ప్రాంతాల్లోని బహిరంగ ప్రజాసంఘాలు, పార్టీ సభ్యులు దీర్ఘకాలంగా ప్రధానంగా ప్రచార, ఆందోళన కార్యక్రమాలకే పరిమితమయ్యాయి/పరిమితమయ్యారు. బహిరంగ, చట్టబద్ధ ప్రజాసంఘాలు, ప్రజా పోరాటాలు ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయడానికి తోడ్పడేలా రాజకీయ, నిర్మాణ కృషి చేయాలనే మన రాజకీయ పంథా నుండి డీవియేట్ అవుతున్నాయి/అవుతున్నారు. వాటిని/వారిని రాజకీయ పంథాకు, పార్టీ కాడర్ పాలసీకి అనుగుణంగా కన్సాలిడేట్ చేయలేకపోవడం మన పార్టీ వైపు నుండి జరిగిన తీవ్రమైన తప్పిదం.

ఫలితంగా పట్టణాల్లో, మైదానాల్లో బహిరంగ ప్రజా ఉద్యమాన్ని, రహస్య ఉద్యమాన్ని పెంపొందించడానికి తోడ్పడేలా, వాటిని సాయుధ పోరాటంతో అనుసంధానించి దాన్ని ప్రధాన పోరాట రూపంగా అభివృద్ధి చేయడానికి తోడ్పడేలా మన రాజకీయ, నిర్మాణ కృషి తగినంత సాగడం లేదు. దీంతో ప్రజాయుద్ధంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగించే విప్లవ ప్రతిఘాతక యుద్ధాన్ని వ్యతిరేకించే బలమైన, విశాలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించలేకపోతున్నాం.

ఈ రాజకీయ బలహీనత ఫలితంగా ప్రజాసంఘాల్లో, ప్రజా పోరాటాల్లో రాజకీయంగా చట్టబద్ధవాదం (లీగలిజం), ఆర్థికవాదం, సంస్కరణవాదం తలెత్తింది. కొంతమందిలో పోస్ట్ మాడర్నిస్టు భావాలు ప్రబలాయి. నిర్మాణపరంగా వ్యక్తివాదం, కెరీరిజం, బ్యూరాక్రసీ (పెత్తందారీతనం), అనైక్యత/గ్రూపులు తలెత్తాయి. కొంతమంది ఆర్థిక అవినీతికి పాల్పడుతున్నారు. తరతమ మోతాదుల్లో ఈ బలహీనత దేశవ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ రాజకీయ బలహీనతను సరిదిద్దడానికి పార్టీ చేసిన కృషి పరిమితంగా, బలహీనంగా ఉంది.

దేశవ్యాప్తంగా పట్టణాల్లో, మైదాన ప్రాంతాల్లో, ఎర్రప్రతిఘటనా ప్రాంతాల్లో, గెరిల్లా జోన్లలో చట్టవ్యతిరేక, రహస్య పోరాట, నిర్మాణ రూపాలను చట్టబద్ధ, బహిరంగ పోరాట, నిర్మాణ రూపాలతో సమన్వయించని రూపంలో లేదా వాటిపై శ్రద్ధ పెట్టని రూపంలో సెక్టేరియనిజం కొనసాగుతోంది. స్థానిక స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సామ్రాజ్యవాద, సీబీబీ, భూస్వామ్య వ్యతిరేక ఐక్యసంఘటనల్లో విశాల మిత్రశక్తులను కలుపుకుని విశాల ప్రజా ఉద్యమాల్ని నిర్మించడంలో నిర్లక్ష్యం, ఉదారవాదం, సెక్టేరియనిజం బలమైన ధోరణులుగా ఉన్నాయి. ఫలితంగా వ్యూహాత్మక ప్రాంతాల్లో సాగే ప్రజాయుద్ధం ఒంటరయ్యే స్థితి ఏర్పడింది.

పట్టణ, మైదాన, అటవీ ప్రాంత ఉద్యమాలను పరస్పర పూరకాలుగా నడపడంలో, రైతాంగ–రైతాంగేతర, ఆదివాసీ–గైరాదివాసీ ప్రజానీకాన్ని సమీకరించి, సంఘటితపరిచి వర్గ పోరాటాన్ని నడపడంలో తగినంత అభివృద్ధి లేదు.

మన రాజకీయ, సైనిక పంథా/మన సాధారణ పంథా ఆధారంగా దేశవ్యాప్తంగా పట్టణాల్లో, మైదానాల్లో, అటవీ ప్రాంతాల్లో విశాల ప్రజానీకాన్ని విప్లవోద్యమంలోకి సమీకరించే రాజకీయ కృషి అనేక సంవత్సరాల క్రితమే చాలా చోట్ల దెబ్బతినిపోగా మిగిలిన ప్రాంతాల్లో ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో చాలా సంవత్సరాలుగా బలహీనంగా సాగుతోంది. మన రాజకీయ పంథాను అనుసరించి, విప్లవోద్యమ ప్రారంభం నుండి విజయం సాధించేవరకు, ఉద్యమ బలబలాల్లోని మార్పులను పరిగణనలోకి తీసుకుంటూనే మన టార్గెట్లయిన సామ్రాజ్యవాదానికి, సీబీబీకి, భూస్వామ్య వర్గానికి వ్యతిరేకంగా కార్మిక, రైతాంగ, మధ్యతరగతి (పెటీ బూర్జువా), జాతీయ పెట్టుబడిదారీ వర్గాలను విప్లవోద్యమంలోకి సమీకరించి, సంఘటితం చేసి, సాయుధం చేయాలి. రహస్య పార్టీ పని పద్ధతులు, నిర్మాణ కృషి లోపభూయిష్టంగా కొనసాగిన ఫలితంగా శత్రుదాడులతో మన పార్టీ పట్టణాల్లో, మైదానాల్లో నష్టపోయినప్పటికీ చైతన్యయుతమైన, దీర్ఘకాలిక దృష్టితో లోపాలను గుర్తించి సరిదిద్దుకుంటూ ఉద్యమ బలాబలాల్లోని మార్పులకు

తగినట్లుగా తగిన పోరాట, నిర్మాణ రూపాలను ఎంచుకుని కార్మికవర్గాన్ని, రైతాంగాన్ని, మధ్యతరగతిని, జాతీయ బూర్జువా వర్గాన్ని సమీకరించడంలో, సంఘటిపరచడంలో పట్టుదలగా కృషి చేయలేకపోతున్నాం. ఫలితంగా మన ఉద్యమం అటవీ ప్రాంతాలకు, ఆదివాసీ రైతాంగానికి పరిమితమైంది. దీంతో కార్మికవర్గం, మైదాన ప్రాంత రైతాంగం, పట్టణ మధ్యతరగతి, జాతీయ బూర్జువా వర్గాలను విప్లవోద్యమంలో సమీకరించలేకపోతున్నాం. విప్లవోద్యమం బలమైన శక్తిగా అభివృద్ధి అయ్యే వరకు జాతీయ బూర్జువా వర్గం విప్లవోద్యమంలోకి రావడం సాధ్యం కానప్పటికీ మిగతా మూడు వర్గాలనయినా సమీకరించడానికి మనం తగిన ఎత్తుగడలను, పని పద్ధతులను రూపొందించుకుని కృషి చేయలేకపోయాం. ఫలితంగా పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటనలు తగినంత బలోపేతం కాలేదు. పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. వర్గ సంపుటి (క్లాస్ కాంపోజిషన్) లో అవసరమైన మార్పు రాలేదు. పీ.ఎల్.జీ.ఏ.కు సైద్ధాంతిక నాయకత్వాన్ని అందించగలిగేలా కార్మిక, విద్యార్థి, మేధావి సెక్షన్ల నుంచి పార్టీ శక్తులు అందులో చేరలేదు. ప్రజాయుద్ధానికి అవసరమైన యుద్ధ వనరులు, టెక్నాలజీ అందడం లేదు. ఇది మన రాజకీయ బలహీనత.

'ప్రజాపునాదిని పెంచుకుంటూ శత్రువుకు అభేద్యమైన, బలమైన రహస్య పార్టీని నిర్మించుకుంటూ, పీ.ఎల్.జీ.ఏ.నూ, ప్రజాసంఘాలను-ఐక్యసంఘటనను పటిష్టపరచుకుంటూ, పెంపొందించుకుంటూ ప్రజా పోరాటాలనూ, గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేద్దాం' అనే కర్తవ్య సాధన కోసం ఈ కాలంలో మన కృషి చాలా చోట్ల లోపభూయిష్టంగా, బలహీనంగా సాగింది. దోపిడీ వర్గాలను అధికారం నుండి కూలదోసి రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునే కార్మికవర్గ పార్టీ విప్లవపు ప్రారంభ రోజుల నుండి విజయం సాధించే వరకు రహస్యంగా, శత్రువుకు అభేద్యంగా ఉండాలనే మౌలిక సూత్రాన్ని మన రాజకీయ పంథా దశాబ్దాల తరబడి స్పష్టంగా చెబుతున్నది, పార్టీ సాహిత్యంలో ఈ విషయాన్ని రాసుకుంటున్నాం. అయితే ఆచరణలో శత్రువుకు అభేద్యమైన, రహస్య పార్టీని, ప్రజలతో సజీవ సంబంధాలు కలిగిన పార్టీని నిర్మించడంలో మన వైఫల్యాలు తీవ్రంగానే కొనసాగుతూ వస్తున్నాయి. రహస్య పార్టీ అవగాహనకి భిన్నంగా దీర్ఘకాలికంగా మన ఆచరణ కొనసాగుతూ వస్తోంది. ప్రజా పోరాటాలను/వర్గ పోరాటాలను పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల బలోపేతానికి తోడ్పడేలా నిర్వహించడంలో కార్మికవర్గం/కమ్యూనిస్టు పార్టీ అవగాహనకు పొసగని పెటీబూర్జువా అవగాహన, ఆచరణ సుదీర్ఘకాలంగా మన పార్టీలో కొనసాగుతున్న ఫలితమే ఈ బలహీనత. దాన్ని వెన్నంటి దూరదృష్టితో లీగల్-ఇల్లీగల్ సమన్వయ యంత్రాంగాన్ని, కొరియరింగ్ వ్యవస్థను, లైజాన్ పోస్టుల్ని ఏర్పాటు చేసుకోలేకపోతున్నాం. నిజానికి ఆచరణలో రహస్య పార్టీ నిర్మాణ కృషికి తగిన పద్ధతులు రూపొందించుకోలేకపోయాం. దీని కారణంగా అడ్ హాక్ (తాత్కాలిక) పద్ధతుల్లో పని చేస్తూ వస్తున్నాం. ఈ ఉదారవాద పనిపద్ధతి ఫలితంగా 2007-2024 మధ్య శత్రుదాడుల్లో కేంద్ర, రాష్ట్ర కమిటీల సభ్యులను, కాడర్లను తీవ్రంగా నష్టపోయాం. శత్రువుకు అభేద్యమైన, రహస్య పార్టీని నిర్మించడానికి నిరంతరం పట్టుదలతో కృషి చేయని ఫలితంగా పట్టణ, మైదాన, అటవీ

ప్రాంతాల్లో ప్రజల మధ్య వుండే పార్టీ, ప్రజలతో సజీవ సంబంధాలు కలిగిన పార్టీ, కార్పెట్ సెక్యూరిటీ బలపడిన ప్రాంతాల్లో స్థానిక స్థాయిలో ప్రజలకు వర్గ పోరాటంలో–గెరిల్లాయుద్ధంలో నాయకత్వాన్ని అందించే పార్టీ బలహీనంగా ఉంది.

విముక్తి ప్రాంత నిర్మాణ కర్తవ్యంతో పనిచేసిన డీకే, బీజే (2014 నుండి ఉనికిలోకి వచ్చిన తూర్పు బిహార్–ఈశాన్య ఝార్ఖండ్ ను కలుపుకుని)ల్లో రైతాంగేతర, గైరాదివాసీ విశాల ప్రజానీకాన్ని ఆర్గనైజ్ చేయడానికి పథకం రూపొందించుకున్నప్పటికీ దాని సాధనకోసం పట్టుదలగా పని చేయలేదు. దీంతో ఆ ప్రాంతాలకు నిర్దేశించుకున్న ఉన్నత కర్తవ్యాల సాధనకు తోడ్పడేలా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. వర్గసంపుటిలో మార్పు తీసుకరాలేకపోయాం. ఆ ప్రాంత ఉద్యమాలు తాత్కాలిక వెనకంజకు గురికావడానికి ఈ వ్యూహాత్మక రాజకీయ బలహీనత కొనసాగడం ముఖ్యకారణం.

గత కొద్దికాలంగా పార్టీ సభ్యత్వ అర్హతలను, ప్రమోషన్ అర్హతలను సరిగా పాటించకపోవడంతో పార్టీ సభ్యత్వం సాపేక్షికంగా పెరిగినప్పటికీ, కొంతమంది వివిధ స్థాయిల్లోకి ప్రమోట్ అయినప్పటికీ ఉద్యమ సమస్యల పరిష్కారంలో పార్టీ శక్తి, సమర్థతలు సాపేక్షికంగా తక్కువగా ఉన్నాయి.

మన పార్టీలో బూర్జువా, పెటీబూర్జువా, రైతాంగ వర్గ ఆలోచనలు/భావాలు, అభిప్రాయాలు, అలవాట్లు సాపేక్షికంగా బలంగా ఉన్నాయి. ఈ ఆలోచనలను వెన్నంటి తప్పుడు ఆచరణ కొనసాగుతోంది. దీంతో రాజకీయాల్లో తప్పుడు భావాలు, ధోరణులు తలెత్తుతున్నాయి. నిర్మాణ రంగంలో ఈ ధోరణి కొన్ని సార్లు యావత్తు విప్లవ శిబిరపు అభిప్రాయాలను, యావత్తు పార్టీ శ్రేణుల అభిప్రాయాలను వినడంలో, సేకరించడంలో శ్రద్ధపెట్టని రూపంలో, వాటిలోని మంచి–చెడులను విశ్లేషించి, సంశ్లేషించే ప్రజాపంథా నుండి దూరమయ్యే రూపంలో కొనసాగుతోంది. ఫలితంగా ఉద్యమ సమస్యల పరిష్కారంలో యావత్తు విప్లవ శిబిరపు సమిష్టి జ్ఞానం, అభిప్రాయాలు కేంద్రీకృతం కావడం లేదు. ఫలితంగా ప్రజాస్వామ్యం లోపించిన కేంద్రీకృతంగా, అంటే బ్యూరాక్రసీకి దారితీస్తున్నది. మరి కొన్నిసార్లు, ఇది అతిప్రజాస్వామ్యానికి దారితీస్తున్నది. కింది నుండి పై వరకు పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. కమిటీల, కమాండ్ల, యూనిట్ల సమావేశాలు జరిగినపుడు సరైన సన్నాహాలు లేకుండా పాల్గొని రోజుల తరబడి ఎజెండా అంశాలపై అభిప్రాయాలు చెప్పినా, అత్యధికం ఏకాభిప్రాయం ఆధారంగా తీర్మానాలు జరిగినప్పటికీ, ప్లీనాల్లో, ప్రత్యేక సమావేశాల్లో విస్తృతంగా చర్చించి ఏకాభిప్రాయం లేదా మెజారిటీ ఆధారంగా తీర్మానాలు జరిగినప్పటికీ ఆచరణలో వాటిని అమలు చేయడంలో యథాలాపత, చొరవ లేమి, నిర్ణయాత్మకత లేమి, వ్యక్తివాదం, తీర్మానాల అమలులోని మంచి చెడ్డలకు బాధ్యతపడకపోవడం రూపంలో అతిప్రజాస్వామ్యం వ్యక్తమవుతున్నది. వీటి ఫలితంగా సిద్ధాంతాన్ని, మౌలిక పంథానూ, పాలసీలను ఆచరణలో జోడించడంలో వైఫల్యత నుంచి అనుభవవాదం తలెత్తున్నది. వర్గ పోరాట–గెరిల్లాయుద్ధ నిర్వహణ కృషిలో పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటన నిర్మాణం–

సంఘటితీకరణ కోసం సాగే రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిలో, పట్టణ, మైదాన, అటవీ ఉద్యమాలను నిర్మించి-అభివృద్ధి చేసే ఆచరణలో పార్టీ నాయకత్వ కాడర్ల భాగస్వామ్యం తగ్గడంతో పాటు, వాటిలో తలెత్తే రాజకీయ, నిర్మాణ, సైనిక సమస్యల పరిష్కారానికి తగిన ఎత్తుగడలను రూపొందించక, సాధారణ సిద్ధాంతాన్ని, పంథాను, పాలసీలను వల్లె వేసే రూపంలో పిడివాదం తలెత్తుతున్నది.

అనుభవవాద, పిడివాద స్వీయాత్మకత ఫలితంగా సిద్ధాంతాన్ని, మౌలిక పంథాను, పాలసీలను ఆచరణకు అన్వయించడంలో లోపం జరగడంతో పాటు వర్గపోరాట-గెరిల్లాయుద్ధ ఆచరణ నుండి ముందుకు వస్తున్న సకారాత్మక, నకార్మతక అనుభవాలను విశ్లేషిస్తున్నప్పటికీ వాటిలోని సకారాత్మక అనుభవాలను సంశ్లేషించి సాధారణీకరించడంలో బలహీనత కొనసాగుతోంది.

మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, కేరళ, ఉత్తర్ రీజియన్ లోని రాష్ట్రాల్లోని పార్టీ సభ్యుల్లోని ఒక సెక్షన్ లో పార్టీ రహస్యంగా ఉంటే విశాల ప్రజానీకాన్ని వర్గపోరాటంలో సమీకరించలేమనే తప్పుడు భావాలు ఉన్నాయి. దీంతో వాళ్లు రహస్య జీవితానికి సిద్ధపడడం లేదు, తాము బాధ్యతపడుతున్న ప్రాంతాల్లో  రహస్య పార్టీని నిర్మించి శత్రువుకు అభేద్యంగా తీర్చి దిద్దలేకపోతున్నారు. పార్టీ రహస్యంగా వుంటూనే విశాల ప్రజానీకాన్ని వర్గపోరాటంలో కదిలించే కృషిలో తర్ఫీదు కావడం లేదు. దీంతో ఆ ప్రాంతాల్లో రహస్య పార్టీ నిర్మాణం కావడం లేదు. బలమైన వర్గపోరాటం అభివృద్ధి చెందడం లేదు. ఛత్తీస్ గఢ్ లో రహస్య పార్టీ నిర్మాణాన్ని సరిగా అర్థం చేసుకోకపోవడంతో విశాల ప్రజానీకాన్ని వర్గపోరాటంలో కదిలించే కృషికి ప్రాధాన్యతను ఇవ్వకుండా రహస్యంగా ఉండడంతో అక్కడ వర్గపోరాటం పెంపొందడం లేదు, పార్టీలోకి నూతన శక్తులు రావడం లేదు. ఇవన్నీ రహస్య పార్టీ నిర్మాణంలోని పట్టణ, మైదాన ప్రాంత ఉద్యమాల నిర్మాణంలోని తప్పుడు ధోరణులకు వ్యక్తీకరణలే.

మన పార్టీలోని మధ్యతరగతి, రైతాంగ ఆలోచనలు/భావాల వెన్నంటి విప్లవోద్యమంలోని అనుకూల-ప్రతికూలతలను; పురోగమన-తిరోగమనాలను, గెలుపు-ఓటములను గతితార్కికంగా అర్థం చేసుకోవడంలోని వైఫల్యతను అనుసరించి ఒక సెక్షన్ లో అతివిశ్వాసం-ఆత్మవిశ్వాసం కోల్పోవడం; ఆత్మసంతృప్తి-నిరాశ; విమర్శనాత్మక/విశ్లేషణాత్మక వైఖరి లేని ఫలితంగా వ్యక్తులను పూర్తిగా నమ్మడం లేదా పూర్తిగా తిరస్కరించడం; పరిణామాల అధ్యయనంలో, అభిప్రాయాలకు/అంచనాలకు రావడంలో ఒక చివరి నుండి మరొక చివరికి కొట్టుకుపోవడం, ఫలితంగా ప్రతికూలతలను, వెనకంజను అనుకూలతగా, పురోగమనంగా మార్చే ధైర్యం, దృఢ సంకల్పం కొరవడి శత్రు దాడులకు భయపడి పారిపోవడం, సరెండర్ కావడం, ద్రోహులుగా మారడం జరుగుతోంది.

కేంద్రకమిటీలోని స్వీయాత్మకత ఫలితంగా 2020 నాటి కేంద్ర పీఓఆర్ లో ఏఓబీ, తెలంగాణ, పశ్చిమ కనుమలు, 2యూ, పశ్చిమ బంగాల్, ఉత్తర్ ఛత్తీస్ గఢ్ ఉద్యమాలకు శక్తికి మించిన కర్తవ్యాలను రూపొందించింది. ఇది ఆయా ప్రాంతాల బలాన్ని అతిగా అంచనా వేసిన ఫలితమే.

2020లో తెలంగాణలో సాపేక్షికంగా పార్టీ సభ్యత్వం పెరిగిన స్థితిలో, ఆ ప్రాంతాన్ని నూతన పద్ధతుల్లో సంఘటిత పడుతున్న గెరిల్లాజోన్ అని కేంద్రకమిటీ అంచనా వేసింది. ఇది ఆ ప్రాంత ఉద్యమ బలాన్ని అతిగా అంచనా వేసే స్వీయాత్మకతే.

కార్మికవర్గ పార్టీకి, గెరిల్లా జీవితానికి పొసగని జీవనశైలి పార్టీలో, పీ.ఎల్.జీ.ఏ.లో కొనసాగుతోంది. ఇది ఆర్థిక దుబారా రూపంలో, ఖరీదైన వస్తువులు, ఖరీదైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ కొనుగోలు చేసే రూపంలో, అవసరానికి మించిన వస్తువులను కొనుగోలు చేసే రూపంలో ఉంది. వెటరన్స్ కు, పేషెంట్స్ కు తిండి విషయాల్లో ఇవ్వబడ్డ మినహాయింపు వయసులతో, అనారోగ్య సమస్యలతో సంబంధం లేకుండా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ.లో గణనీయమైన భాగం తిండి విషయంలో నియమాల్ని సడలిస్తున్నారు. తిండి కోసం ప్రజల పైన ఆధారపడకుండా మార్కెట్ పైన ఆధారపడడం సాపేక్షికంగా పెరిగింది. మరికొన్ని చోట్ల ఆయా గ్రామాల ఉత్పత్తిని, ఆర్థిక స్థితిని పరిగణనలోకి తీసుకోకుండా తిండి సరుకులు సమకూర్చుకునే పద్ధతి కూడా ఉంది. వీటన్నింటి ఫలితంగా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ.లోని గణనీయమైన భాగంలో సుఖలాలస పెరిగింది. సుఖలాలస కఠినమైన గెరిల్లా జీవనశైలిని అమలు చేయడంలో సడలింపుకు, పోరాటచేవ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యుల బలహీనత.

రోజువారీ జీవితంలో వర్గ పోరాటంలో–మాస్ వర్క్ లో పాల్గొనేలా పీ.ఎల్.జీ.ఏ.ను పార్టీ నడిపించడం లేదు. శత్రుదాడి నుంచి ఆత్మరక్షణ చేసుకునేలా మొత్తం పీ.ఎల్.జీ.ఏ.ను చురుకైన, క్రియాశీల గెరిల్లా బలగాలుగా తీర్చిదిద్దడంలో పార్టీ కమిటీల పాత్ర లోపభూయిష్టంగా ఉంది. ఫలితంగా పీ.ఎల్.జీ.ఏ. గెరిల్లాయుద్ధంలో చురుగ్గా పాల్గొనలేకపోతున్నది. ఎల్.జీ.ఎస్.ల నుండి మొదలుకుని కంపెనీల వరకు సంవత్సరానికి ఎక్కువ కాలం యుద్ధ సన్నాహాల్లో, కంబాట్ లో (యుద్ధ చర్యల్లో) కాకుండా సీసీ, డీకే ఎస్.జడ్.సీ.కి సంబంధించిన రక్షణ (ప్రొటెక్షన్), సమన్వయం, సప్లయిలు తదితర పనుల్లో పాల్గొంటున్నాయి. ప్రజాపునాది దెబ్బతింటూ వనరులను నష్టపోతూ ప్రతికూలతలు పెరుగుతున్న పరిస్థితుల్లో ఈ పనుల నిర్వహణకు సంబంధించి సీసీ, డీకే ఎస్.జడ్.సీ. ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించి ప్లానింగ్ చేయకపోవడం కారణం. దీంతో అవి ఎక్కువ కాలం కేంద్రీకృత యూనిట్స్ గా ఉండడం లేదు. రోజువారీ జీవితంలో అవసరమైన కంబాట్ స్కిల్స్ ను, టెక్నికల్ స్కిల్స్ ను అభివృద్ధి చేసుకోవడానికి డ్రిల్స్, రిహార్సల్స్ చేయని ఫలితంగా వాటి పోరాట సామర్థ్యం తక్కువగా ఉంది.

గెరిల్లాయుద్ధాన్ని ప్రభావయుతంగా సాగించడానికి తోడ్పడేలా కాకుండా దానికి భిన్నమైన జీవనశైలి పీ.ఎల్.జీ.ఏ.లో కొనసాగుతున్నది. క్రమశిక్షణతో కూడిన విధేయత, అంకితభావం, త్యాగనిరతి, పోరాటంలోనూ, ప్రచారం నిర్వహించడంలోనూ, ప్రజల్ని కదిలించడంలోనూ ఒక విప్లవ సాధనంగా కీలకమైన పాత్రను పోషించే పోరాటశైలిని–మావోయిస్టు పోరాటశైలిని అభివృద్ధి చేసుకోవడంలో/చేయడంలో పీ.ఎల్.జీ.ఏ.లో బలహీనతలు, లోపాలున్నాయి. శత్రువును అతిగా లేదా మితంగా అంచనా వేయడం, కఠినమైన గెరిల్లా జీవనశైలిని చైతన్యయుతంగా అభివృద్ధి

చేసుకోకపోవడం, గెరిల్లాయుద్ధ నియమాలను స్థల, కాల పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించుకుని పాటించడంలో బలహీనతలు, లోపాలు ఉన్నాయి. ప్రధాన నాయకత్వం నుండి రాజకీయ కృషి సన్నగిల్లడం, శత్రుదాడులు పెరుగుతుండడంతో అన్యవర్గ ధోరణులు, పారుబోతుతనం, సరెండర్స్-ద్రోహులుగా మారడం, నైతిక సమస్యలు పెరుగుతున్నాయి. తరతమ మోతాదుల్లో ఈ సమస్యలు ఉద్యమ ప్రాంతాలంతటా ఉన్నాయి. ఈ కాలంలో చురుకైన గెరిల్లాయుద్ధాన్ని సాగించడంలోని ఈ బలహీనతలను, లోపాలను సరిదిద్దుకోలేకపోయాం.

**శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక యుద్ధంలో మనకు జరుగుతున్న నష్టాలకు కారణాలు**

1. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక సన్నాహాలను, యుద్ధ తీవ్రతను సరిగా అంచనా వేయకపోవడం, మారిన పరిస్థితికి తగిన ఎత్తుగడలు చేపట్టకపోవడం.

గత 2 దశాబ్దాలుగా విప్లవోద్యమ నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పేర్లతో కొనసాగించిన విప్లవ ప్రతిఘాతక బహుముఖ దాడి క్యాంపెయిన్ లను తీవ్రంగా ప్రతిఘటించి విఫలం చేయడం పార్టీ, పీ.ఎల్.జీ.ఏ.ల పాజిటివే. అయితే గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న విప్లవ ప్రతిఘాతక యుద్ధాన్ని ముఖ్యంగా ప్రస్తుత కగార్ నిర్ణయాత్మక యుద్ధాన్ని ఉన్నత స్థాయి నాయకత్వ కమిటీలు స్వీయాత్మకంగా అర్థం చేసుకుంటున్నాయి. దీంతో మారిన పరిస్థితులకు అనుగుణంగా పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను తీర్చిదిద్దుకోలేకపోవడంతో మన బలగాలు శత్రువును కొన్ని సార్లు అతిగా లేదా మితంగా అంచనా వేస్తున్నాయి. మన పార్టీ కమిటీలు, పీ.ఎల్.జీ.ఏ. కమాండ్లు తాము రోజువారీగా చేసే రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిని ప్రస్తుతం భారత విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజలో ఉందనే అంచనాపై కాకుండా తమ ప్రాంతాల్లోని తాత్కాలిక ఉద్యమానుకూలతలను అతిగా అంచనా వేసుకుని కొనసాగిస్తున్నాయి. ఇది వాటి ఆలోచనల్లోని పాక్షిక దృష్టికి నిదర్శనం. ఫలితంగా స్వీయాత్మక తప్పులు జరిగి శత్రుదాడులకు గురయి పార్టీ కాడర్లను, బలగాలను తీవ్రంగా నష్టపోతున్నాం. ఇది అనుభవవాద స్వీయాత్మకత. ఇది సైద్ధాంతిక, రాజకీయ, సైనికపరమైన తప్పుడు ధోరణి.

2. రహస్య పని విధానాన్ని, గెరిల్లా యుద్ధ నియమాలను, మౌలిక ఎత్తుగడలను అర్థం చేసుకోని ఫలితంగా సరిగా అమలు చేయకపోవడం.

3. ఇన్ఫార్మర్లతో, కోవర్టులతో, డబుల్ ఏజెంట్స్ తో కూడిన శత్రు ఇంటలిజెన్స్ వ్యవస్థను నియంత్రించేలా వ్యూహాత్మకంగా రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి సాగించకపోవడం.

శత్రు ఇంటలిజెన్స్ వ్యవస్థను నియంత్రించేలా మనం వ్యూహాత్మక దృష్టితో రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి చేయడం లేదు. శత్రువుకు ఇన్ఫార్మర్లుగా మారకూడదని ప్రజల చైతన్యాన్ని పెంచే రాజకీయ కృషి నిరంతరం చేయకపోవడం, ఇన్ఫార్మర్లుగా అనుమానం ఉన్నవారిని ప్రజల్లో బహిర్గతం చేయకపోవడం, కీలకమైన ఇన్ఫార్మర్లను నిర్మూలించడంలో చొరవ చేయకపోవడం, స్థానిక ప్రజా నిర్మాణాల్లోని, పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. నిర్మాణాల్లోని పరిణామాలను విమర్శనాత్మకంగా పరిశీలించకపోవడం, స్థానిక ప్రజా నిర్మాణాలు చురుకైన పాత్ర నిర్వహించేలా వాటిని తర్ఫీదు

చేయకపోవడంతో ఇన్ఫార్మర్లను, కోవర్టులను గుర్తించలేకపోవడం లాంటి బలహీనతలు దీర్ఘకాలంగా కొనసాగుతున్నాయి. దీంతో శత్రు ఇంటలిజెన్స్ వ్యవస్థను నియంత్రించలేక పోతున్నాం. దీనికి తోడుగా పరిమిత శక్తులతోనయినా మన ఇంటలిజెన్స్ వ్యవస్థను పునర్నిర్మించుకోని ఫలితంగా శత్రువుకు మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాల సమాచారం రెగులర్ గా అందుతోంది. దీంతో శత్రువు సమాచార ఆధారిత దాడులు చేసి పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., స్థానిక నిర్మాణాలను తీవ్రంగా నష్టపరచగలుగుతున్నాడు.

పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, విప్లవోద్యమాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలదేననే చైతన్యాన్ని పెంచే రాజకీయ కృషిని నిరంతరం కొనసాగించని ఫలితంగా స్థానిక నిర్మాణాల్లోని, పార్టీ, పీ.ఎల్.జీ.ఏ.ల్లోని తప్పులను/పొరపాట్లను విమర్శించేలా ఇన్ఫార్మర్లను, కోవర్టులను గుర్తించి పార్టీని అప్రమత్తం చేసేలా ప్రజల్ని చైతన్యవంతం చేయని ఫలితంగా ఇన్ఫార్మర్ల, కోవర్టుల సమస్య తీవ్రమైన సమస్యగా మారింది.

4. కఠోరమైన గెరిల్లా జీవనశైలిని అనుసరించేందుకు సిద్ధం కాకపోవడం, యుద్ధ సంసిద్ధత లోపించడం.

5. మారిన సామాజిక పరిస్థితుల్లో, తాత్కాలిక వెనకంజ కాలంలో, కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతాల్లో స్థానిక ప్రజా నిర్మాణాలు దెబ్బతినడం, బలహీనపడడం, నిష్క్రియంగా మారడంతో వర్గపోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని నిర్వహించడంలో లోపాలు, బలహీనతలు, పరిమితులు కొనసాగుతుండడం. ఫలితంగా ప్రజాపునాది పెరగక, ఉద్యమ ప్రాంతాల్లో శత్రు అధికారం సంఘటితపడుతోంది. దీంతో శత్రు ఆధిక్యత పెరిగి మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., స్థానిక నిర్మాణాలపై దాడులు చేయడంలో శత్రువుకు అనుకూలతలు ఏర్పడుతున్నాయి.

6. సెల్ ఫోన్ల , ఇంటర్నెట్, వాకీటాకీల వాడకంలో లోపాలు కొనసాగుతుండడం.

విప్లవ ప్రతిఘాతక సూరజ్ కుండ్-కగార్ నిర్ణయాత్మక యుద్ధంలో శత్రు బలాధిక్యత విపరీతంగా పెరిగి, శత్రు దాడి స్వభావంలో మౌలికమైన మార్పు వచ్చింది. పెరిగిన శత్రు బలాధిక్యతను, శత్రుదాడి స్వభావంలో వచ్చిన మార్పును గుర్తించని ఫలితంగా మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాలు పాత పద్ధతుల్లోనే ఆలోచిస్తూ మారిన పరిస్థితికి తగిన విధంగా ఆత్మరక్షణ ఎత్తుగడలను అమలు చేయకపోవడంతో 2024 జనవరి నుండి డీకేలో అగస్ట్ వరకు 170 మంది, దేశవ్యాప్తంగా 199 మంది వరకు కామ్రేడ్స్ అమరులయ్యారు.

ఈ నష్టాల కారణంగా ప్రజాపునాది తగ్గడంతో పాటు, పీ.ఎల్.జీ.ఏ. బలగాలు తగ్గిపోయిన స్థితిలో గత 2 సంవత్సరాల్లో తెలంగాణ, ఏఓబీ, బిహార్ రాష్ట్రాల్లో గెరిల్లా యుద్ధ చర్యలు నిర్వహించలేకపోయాం. ఎంఎంసీలో శత్రు సాయుధ బలగాలు పీ.ఎల్.జీ.ఏ. బలగాలపై దాడి చేస్తే ఆత్మరక్షణలో భాగంగా శత్రుదాడులను తిప్పికొట్టే కొన్ని చర్యలు జరిగాయి. ఒడిశాలో కొన్ని గెరిల్లాయుద్ధ చర్యలు జరిగాయి. బీజే, తూ.బి.-ఈ.ఝా. స్పెషల్ ఏరియాల్లో గెరిల్లా చర్యలు చాలా తగ్గిపోయాయి. డీకేలో కూడా గెరిల్లా చర్యలు తగ్గాయి. డీకే, బీజే, తూ.బి.-ఈ.ఝా. ప్రాంతాల్లో

శత్రువు నుండి ఆయుధాల స్వాధీనం చాలా తగ్గిపోయింది. ఆయుధాల, తూటాల, పేలుడు పదార్థాల కొరత గెరిల్లాయుద్ధాన్ని తీవ్రంగా పరిమితికి గురిచేస్తోంది. మొత్తంగా చూస్తే దేశవ్యాప్తంగా గెరిల్లాజోన్లలో, ఎర్రప్రతిఘటనా ప్రాంతాల్లో గెరిల్లా యుద్ధ చర్యల విస్తృతి తగ్గింది. గెరిల్లాయుద్ధ భూభాగం తగ్గింది. ఎర్ర ప్రతిఘటనా, గెరిల్లాజోన్ ప్రాంతాల పరిధి కుదించబడింది. ఉద్యమ ప్రాంతాల్లోకి కార్పెట్ సెక్యూరిటీ విస్తరణను, సంఘటితపడడాన్ని అడ్డుకోలేకపోయాం. వీటన్నింటి ఫలితంగా గెరిల్లాజోన్లు, గెరిల్లాబేసులు దెబ్బతిన్నాయి, ఎర్ర ప్రతిఘటన ప్రాంతాలు బలహీనపడ్డాయి.

మారిన సామాజిక పరిస్థితుల్లో వర్గపోరాటాన్ని సమర్థవంతంగా నడిపేలా, పట్టణ, మైదాన, అటవీ ప్రాంత ఉద్యమాలను పరస్పర పూరకాలుగా సమన్వయించి నడిపేలా, బహిరంగ-రహస్య, చట్టబద్ధ-చట్ట వ్యతిరేక పోరాటాలను సమన్వయించి నడిపేలా, తాత్కాలిక వెనకంజస్థితిని అధిగమించేలా వర్గ పోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని సమర్థవంతంగా నడిపేలా, కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతాల్లో వర్గపోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని సమర్థవంతంగా నడిపేలా మన పార్టీ సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా, సైనికంగా ఎదగాల్సి ఉంది.

గత 3½ సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా పార్టీ, ఐక్యసంఘటన, పీ.ఎల్.జీ.ఏ. నిర్మాణాలు చేసిన రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిని లేదా వర్గపోరాట-గెరిల్లాయుద్ధ కృషిని సమీక్షించాం. గతం నుండి మన అవగాహనలో, ఆచరణలో కొనసాగుతున్న లోపాలను, బలహీనతలను, పరిమితులను కూడా పేర్కొన్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 7 నెలలుగా కగార్ పేరుతో కొనసాగిస్తున్న నిర్ణయాత్మక యుద్ధం ద్వారా పార్టీని, పీ.ఎల్.జీ.ఏ. బలగాలను, స్థానిక నిర్మాణాల వారిని, ప్రజలను పెద్దఎత్తున నిర్మూలిస్తూ, రానున్న 2 సంవత్సరాల్లో దేశవ్యాప్త విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే దుష్ట లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయి. ఈ స్థితిలో భారత విప్లవోద్యమాన్ని దెబ్బతినిపోకుండా కాపాడుకుంటూ, పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటన నిర్మాణాలను కాపాడుకుంటూ వర్గపోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని కొనసాగించడం మన ప్రధాన కర్తవ్యం. ఈ లక్ష్య సాధనకు తోడ్పడేలా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలను తీర్చిదిద్దుకుందాం.

**మారిన సామాజిక పరిస్థితుల్లో వర్గపోరాటాన్ని, ప్రజాయుద్ధాన్ని సమర్థవంతంగా నడిపేలా, శత్రువు కొనసాగిస్తున్న నిర్ణయాత్మక యుద్ధం నుండి విప్లవోద్యమాన్ని, స్వీయాత్మక శక్తులను కాపాడుకునేలా పార్టీని తీర్చిదిద్దుకుందాం.**

నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాల సెట్ బ్యాక్ అనంతరం రాజకీయ కృషి ద్వారా విప్లవ వర్గాల్లో రహస్య పార్టీని నిర్మించుకుంటూ వచ్చాం. 1978 నుండి రైతాంగ, విద్యార్థి-యువజన, మేధావి, కార్మిక పోరాటాల వెల్లువను వుపయోగించుకుని విస్తృతమైన పార్ట్ టైమర్స్ తో, ప్రొఫెషనల్ రివల్యూషనరీ(పీఆర్)లతో కూడిన రహస్య, సమరశీల పార్టీని నిర్మించాం. తదనంతరం రాజకీయ పరిణామాల, ఉద్యమ బలాబలాల ఆధారంగా సరైన ఎత్తుగడలు రూపొందించుకుంటూ వాటిని

దృఢంగా ఆచరిస్తూ, కొన్ని రాష్ట్రాల్లో తాత్కాలికంగా వెనకంజ వేసినప్పటికీ, భారత విప్లవోద్యమాన్ని పురోగమింపజేసాం. 2007 నుండి ముఖ్యంగా 2012 నుండి రహస్య పార్టీ నిర్మాణంలో, రహస్య పని విధానాన్ని అమలు చేయడంలో సాపేక్షికంగా లోపాలు, బలహీనతలు, పరిమితులు పెరుగుతూ వచ్చాయి. రాజకీయంగా, సైనికంగా పార్టీ అనేక విజయాలు సాధించినప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఫలితంగా పార్టీ బలహీనపడి ఇతర రంగాలూ బలహీనపడినాయి. ఈ స్థితిని సరిదిద్దుకోవడం అవసరం. రాజకీయ కృషి ద్వారా, వర్గపోరాట కృషి ద్వారా పట్టణ, మైదాన, అటవీ ప్రాంతాల్లో శత్రువుకు అభేద్యమైన, రహస్య పార్టీని, సమరశీల పార్టీని, ప్రజలతో సజీవ సంబంధాలు కలిగిన పార్టీని పార్ట్ టైమర్స్ తో, ప్రొఫెషనల్ రివల్యూషనరీ (పీఆర్)లతో కూడిన విశాలమైన, బలమైన పార్టీని నిర్మించుకోవాలి, అభివృద్ధి చేసుకోవాలి.

పట్టణ, మైదాన, అటవీ ప్రాంతాల్లో ప్రజా పోరాటాల్లో కదిలే వారి నుండి నిరంతరం పార్టీ సభ్యులను తయారు చేసుకుని రహస్య పార్టీ సెల్స్ ను, స్థానిక పార్టీ కమిటీలను నిర్మించాలి. లీగల్-ఇల్లీగల్ సమన్వయ యంత్రాంగాన్ని నిర్మించుకోవాలి. కొరియరింగ్ వ్యవస్థను, లైజాన్ పోస్టులను నిర్మించుకోవాలి. వర్గ పోరాటాల్లో కదిలే వారి ఆధారంగా పార్టీలోకి నిరంతరం నూతన శక్తులను భర్తీ చేసుకుంటూ స్వీయాత్మక శక్తులను పెంచుకుంటూ పార్టీని బలోపేతం చేయాలి.

పార్టీలో కొనసాగుతున్న బూర్జువా, పెటీబూర్జువా, రైతాంగ వర్గ భావాలను, అభిప్రాయాలను వెన్నంటి రాజకీయ, నిర్మాణ, సైనిక రంగంలో తలెత్తుతున్న అనుభవవాద, పిడివాద స్వీయాత్మక ధోరణులను సరిదిద్దుకోవాలి, పార్టీని నిజమైన కార్మికవర్గ పార్టీగా తీర్చి దిద్దుకోవాలి. రాజకీయ పరిణామాల ఆధారంగా, ఉద్యమ బలాబలాల ఆధారంగా సరైన రాజకీయ, సైనిక ఎత్తుగడలను రూపొందించుకుంటూ వర్గ పోరాటానికీ-గెరిల్లాయుద్ధానికీ సమర్థవంతంగా నాయకత్వాన్ని అందించేలా పార్టీని అభివృద్ధి చేసుకోవాలి. సీపీఐ (మావోయిస్టు) ఏర్పాటు అనంతర కాలం నుండి పార్టీకి జరిగిన తీవ్రమైన నష్టాల నుండి గుణపాఠాలు తీసుకుని స్వీయాత్మక శక్తుల రక్షణకు, వాటిని నిరంతరం పెంచుకోవడానికి, విప్లవోద్యమానికి అవిచ్ఛిన్నంగా నాయకత్వాన్ని అందించేలా (కంటిన్యుటీ ఆఫ్ లీడర్ షిప్), పార్టీ కమిటీల్లో త్రీ ఇన్ వన్ (సీనియర్లు, మధ్య వయస్కులు, జూనియర్లు) కాంపొజిషన్ ఉండేలా పార్టీని తీర్చి దిద్దుకోవడానికి ప్రాధాన్యతనివ్వాలి.

పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల్లో కార్మికవర్గం లేని, పెటీబూర్జువా సెక్షన్లు నామమాత్రంగా ఉన్న స్థితిలో నాయకత్వ కమిటీలలో, కింది కమిటీలలో, పార్టీ శ్రేణుల్లో సైద్ధాంతిక, రాజకీయ స్థాయి సాపేక్షికంగా తక్కువగా ఉన్న స్థితిని మార్చుకుందాం. మాలెమా సిద్ధాంత అధ్యయనంలో, మన మౌలిక పంథా, పాలసీల అధ్యయనంలో కొనసాగుతున్న అలసత్వాన్ని, యథాలాపతను, పైపై అధ్యయనాన్ని సరిదిద్దుకోవాలి. మాలెమా సిద్ధాంతాన్ని, మన పంథాను, పాలసీలను, మారిన సామాజిక పరిస్థితులకు, ఉద్యమ బలాబలాలకు తగిన విధంగా అన్వయించి, సరైన రాజకీయ, సైనిక ఎత్తుగడలను రూపొందించి, సంపద్వంతం చేసి, కార్మికవర్గ

దృఢ సంకల్పంతో, మావోయిస్టు పని శైలితో ఆచరించాలి.

దేశవ్యాప్తంగా చాల ప్రజాసంఘాలకు పార్టీ ఆర్గనైజర్లు లేని ఫలితంగా వాటిని మన రాజకీయ పంథా ప్రకారం నడిపించలేకపోతున్నాం, వీటిలో రాజకీయ కృషి బలహీనంగా ఉంది. ప్రజాసంఘాల్లో తలెత్తుతున్న రాజకీయ, నిర్మాణ సమస్యలకు, పట్టణోద్యమ నిర్మాణ వైఫల్యానికి ఇది ముఖ్యమైన కారణం. దీన్ని గుణపాఠంగా తీసుకుని ప్రతి ప్రజాసంఘాన్ని నడపడానికి పార్టీ ఆర్గనైజర్లను తయారు చేసుకోవాలి, వాటిలో రాజకీయ కృషిని తీవ్రతరం చేయాలి. తాత్కాలిక వెనకంజను అధిగమించేలా పట్టణ, మైదాన, అటవీ ప్రాంతాల్లో బహిరంగ ప్రజాసంఘాలను చట్టబద్ద ప్రజాస్వామిక సంస్థలను (లీగల్ డెమోక్రటిక్ ఆర్గనైజేషన్స్) సమర్థవంతంగా నడిపించాలి. చట్టబద్ద, బహిరంగ ప్రజాసంఘాలు చట్టబద్దతను కోల్పోవడానికి అవకాశమిచ్చే లోపభూయిష్ట పని పద్ధతులను విడనాడాలి. బహిరంగ ప్రజాసంఘాలను రెండుగా వర్గీకరించుకుని వాటిలో కొన్నింటిని చట్టబద్దతను కోల్పోకుండా దీర్ఘకాలం పాటు కొనసాగిస్తూ, మరి కొన్నింటిని చట్టాలు విధించే పరిమితులను అధిగమించే చైతన్యాన్ని పెంచేలా నడుపించాలి. నేడు డీకే సహా దేశంలో కొత్తగా ఉనికిలోకి వచ్చిన, గతం నుండి కొనసాగుతున్న బహిరంగ ప్రజాసంఘాలను శత్రువు దీర్ఘకాలం కొనసాగనివ్వడు. అందుకే ఎప్పటికపుడు కొత్త బహిరంగ సంఘాలను ఏర్పాటు చేసుకుని విశాల ప్రజానీకాన్ని వర్గపోరాటంలో సమీకరించాలి.

పార్టీలో, పీ.ఎల్.జీ.ఏ.లో ప్రధానంగా ఆదివాసీ రైతాంగం, రైతాంగం అధిక సంఖ్యలో ఉండడం సకారాత్మక అంశమే. అయితే కార్మికులు, పట్టణ మధ్యతరగతి (పెటీబూర్జువా) వర్గాలు చాలా తక్కువగా ఉండడం విప్లవోద్యమ బలహీనతే. పట్టణ, మైదాన ఉద్యమాలను పునర్నిర్మిస్తూ కార్మికవర్గాన్ని, పట్టణ మధ్యతరగతిని, మైదాన ప్రాంత రైతాంగాన్ని విప్లవోద్యమంలో సమీకరించి, సంఘటితం చేస్తూ ఈ బలహీనతను అధిగమించాలి.

ఉద్యమంలో తలెత్తే రాజకీయ, నిర్మాణ, సైనిక సమస్యల్ని పరిష్కరించడానికి తోడ్పడేలా జిల్లా, ఏరియా కమిటీల సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక స్థాయిని పెంచి తర్ఫీదు చేసేలా కేంద్ర, రాష్ట్రకమిటీ సభ్యుల పనివిధానాన్ని మార్చుకుందాం. నిర్దిష్ట సమస్యలను నిర్దిష్టంగా విశ్లేషించేలా, ఆయా ప్రాంతాల ఉద్యమ బలాబలాల్లోని మార్పులను సకాలంలో సరిగా అంచనా వేసేలా దాన్ని వెన్నంటి మారిన ఉద్యమ బలానికి తగిన రాజకీయ కర్తవ్యాలను, ఎత్తుగడలను రూపొందించుకునేలా అధ్యయన శైలిని, కమిటీ పని పద్ధతులను మార్చుకోవాలి.

విప్లవాలు వర్తమాన పరిస్థితుల కనుగుణంగా సాగుతాయి. కాబట్టి పార్టీ ఆ వర్తమాన పరిస్థితులకు తగిన రాజకీయ, సైనిక ఎత్తుగడలతో (పోరాట, నిర్మాణ రూపాలతో) విప్లవోద్యమాన్ని నడపాలి. అలా నడపకుంటే విప్లవోద్యమాలు తాత్కాలిక వెనకంజలకు, ఓటమికి, వినాశనానికి (తుడిచివేతకు) గురవుతాయనేది చారిత్రక సత్యం. అందుకే మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్, “మార్క్సిస్టులైనవారు సూత్రాలను వల్లె వేయడం కాకుండా, నిన్నటి సిద్ధాంతాన్ని పట్టుకుని వేలాడకుండా వాస్తవిక జీవితాన్ని, వాస్తవికతకు సంబంధించిన నిజాల్ని

గుర్తించాలనీ, ఏది సాధ్యమవుతుందనే దాన్నుండి కాకుండా ఏది వాస్తవం అనేదాన్నుండి ముందుకు సాగాలి” అని అంటాడు. అందుకే మనం పట్టణ, మైదాన, అటవీ ప్రాంతాల్లో వస్తుగత మార్పులను అర్థం చేసుకోవడానికి నిర్ణీత గడువు ప్రకారం సామాజిక పరిశోధన, వర్గ విశ్లేషణలు చేయాలనుకున్నాం. దాని ప్రకారం పట్టణాల్లోని సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల, ఉద్యోగుల స్థితిగతుల పైనా, పారిశ్రామిక, సేవా రంగాల్లోని దోపిడీ, అణచివేతల పైనా, మైదాన ప్రాంత సామాజిక జీవితంలోని మార్పుల పైనా, అటవీ ప్రాంత సామాజిక స్థితి, టెర్రయిన్, ప్రభుత్వ యంత్రాంగ చొరబాటు పైనా, నిర్దిష్టమైన సర్వేలు, సామాజిక సెక్షన్ల స్థితిగతులపైనా సర్వేలు, యువతపై సామ్రాజ్యవాద, ఫ్యూడల్ సంస్కృతి ప్రభావాలపై సర్వేలు, అటవీ ప్రాంతాల్లోని హిందూ-క్రిస్టియన్ మత సంస్థల చొరబాటు ఫలితంగా ఆదివాసీ సామాజిక జీవితంలోని మార్పుపై సర్వేలు చేయాల్సిన అవసరం ఉంది. సామ్రాజ్యవాద ప్రపంచీకరణను వెన్నంటి దేశంలో గతం కంటే రాజ్యం ఫాసిస్టీకరించబడి, విప్లవ ప్రతిఘాతకత్వం అన్ని రంగాల్లో, అన్ని చోట్లా సంస్థాగత రూపం తీసుకుని, సంఘటితపడుతున్న స్థితిలో పట్టణ, మైదాన ప్రాంత పార్టీ నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి పట్టణ పనివిధానం డాక్యుమెంట్ ను మౌలిక గైడెన్స్ గా తీసుకుంటూనే నిర్దిష్ట గైడ్ లైన్స్ రూపొందించుకోవాలి.

పట్టణ, మైదాన ప్రాంత ఉద్యమాల నిర్మాణంలోని తప్పుడు ధోరణులను సరిదిద్దుకోవాలి.

ప్రజాసంఘాల్లో, ప్రజా పోరాటాల్లో కొనసాగుతున్న రాజకీయ, నిర్మాణ సమస్యలను, బలహీనతలను సరిదిద్దడానికి ఎడ్యుకేషన్-రెక్టిఫికేషన్ క్యాంపెయిన్ ను చేపట్టాలి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రజాసంఘాల్లో కొనసాగుతున్న ఎడ్యుకేషన్-రెక్టిఫికేషన్ క్యాంపెయిన్ ను ప్రభావయుతంగా కొనసాగించాలి. డీకేలో, స్థానిక దోపిడీ, పెత్తందారీ శక్తులతో స్థానిక నిర్మాణాల్లోని ఒక సెక్షన్ వర్గ సామరస్య పద్ధతుల్లో వ్యవహరిస్తున్న రాజకీయ బలహీనతను సరిదిద్దుకోవాలి. వారిని నాయకత్వ బాధ్యతల నుండి తొలగించి పేద, దిగువ మధ్యతరగతిలోని పురోగామి, క్రియాశీల, సమరశీల శక్తులను స్థానిక నాయకత్వంలోకి తెచ్చి వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయాలి, ప్రజాపునాదిని బలోపేతం చేసుకోవాలి.

శత్రువుకు అభేద్యమైన, రహస్య పార్టీ నిర్మాణంలో భాగంగా లీగల్, ఇల్లీగల్ సమన్వయ యంత్రాంగాన్ని, కొరియరింగ్ వ్యవస్థను, లైజన్ పోస్టుల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి పథకం ప్రకారం, పట్టుదలగా కృషి చేయాలి.

విప్లవోద్యమంలోని ప్రతికూలతలను అనుకూలతలుగా, తిరోగమనాన్ని పురోగమనంగా, ఓటమిని గెలుపుగా మార్చడానికి సంబంధించిన సైద్ధాంతిక, రాజకీయ అవగాహనను పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాల్లో పెంచుతూ సరెండర్లను, ద్రోహాలను నివారించాలి.

కార్మికవర్గ పార్టీకి, గెరిల్లా జీవన శైలికి పొసగని జీవనశైలిని తక్షణమే మార్చుకోవాలి. ఆర్థిక దుబారాను అరికట్టడానికి తిరిగి నియమాల్ని రూపొందించుకుని దృఢంగా ఆచరించాలి.

మన రాజకీయ వ్యూహంలో పాలకవర్గాల మధ్య వైరుధ్యాలను ప్రముఖ వైరుధ్యంగా

పేర్కొన్నాం. పాలకవర్గాల మధ్య తలెత్తే వైరుధ్యాలను విప్లవోద్యమ పురోగమనానికి తోడ్పడేలా రాజకీయ ఎత్తుగడలను రూపొందించుకోవాలి. గ్రామ, ఏరియా, డివిజన్/జిల్లా స్థాయిలో ఎప్పటికపుడు మారే రాజకీయ పరిణామాలపై ఆధారపడి, ఉద్యమ బలాబలాలపై ఆధారపడి ప్రధాన శత్రువును ఒంటరి చేస్తూ, శత్రువుల్లోని ఒక సెక్షన్ ను తటస్థం చేస్తూ, శత్రువుల్లోనే ప్రధాన శత్రువుకు వ్యతిరేకంగా కలిసొచ్చే వారితో ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటనను ఏర్పాటు చేయాలి. ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటన ఏర్పాటుకయినా, వ్యూహాత్మక ఐక్యసంఘటన నిర్మాణానికయినా మన స్వంత బలం పెరగడం ముఖ్యమైన అంశమే అయినప్పటికీ అది అనివార్యం అనుకోకూడదు. దేశ, రాష్ట్ర, జిల్లా రాజకీయ పరిణామాలను బట్టి ప్రధాన శత్రువుకు వ్యతిరేకంగా ప్రజలు, శత్రువర్గాల్లోని ఒక సెక్షన్ కలిసి పోరాడే రాజకీయ స్థితి తలెత్తినపుడు ఐక్యసంఘటన నిర్మాణానికి పూనుకోవడం, అందులో పాల్గొనడం ద్వారానే ఉద్యమ బలం పెరుగుతుంది.

విప్లవోద్యమం ఎదుర్కొంటున్న రాజకీయ, నిర్మాణ, సైనిక సమస్యల్లో అత్యధికం మన పార్టీలో ప్రబలంగా ఉన్న స్వీయాత్మకతను వెన్నంటి జరుగుతున్న తప్పుల/లోపాల, బలహీనతల, ధోరణుల వ్యక్తీకరణలే. వీటిని సరిదిద్దుకోవడం కోసం పార్టీలో, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల్లో ఎడ్యుకేషన్-రెక్టిఫికేషన్ క్యాంపెయిన్ ను చేపట్టాలి. మారిన సామాజిక పరిస్థితుల్లో వర్గ పోరాటాన్ని సమర్థవంతంగా నడిపేలా, శత్రువు కొనసాగిస్తున్న నిర్ణయాత్మక యుద్ధం నుండి విప్లవోద్యమాన్ని స్వీయాత్మక శక్తులను కాపాడుకునేలా పార్టీని తీర్చిదిద్దుకోవాలి. నాలుగు విప్లవ వర్గాల్లో, పీడిత సామాజిక సెక్షన్లలో, పీడిత జాతుల్లో పార్టీని నిర్మించి, సంఘటితం చేయాలి. ఒంటరిగా మారిన అటవీ ఉద్యమాలకు దన్నుగా పట్టణ, మైదాన ప్రాంత ఉద్యమాలను పునర్నిర్మించాలి. దేశంలోని విశాల ప్రాంతాలకు పార్టీని విస్తరింపచేయాలి. ఈ కర్తవ్యాల సాధనకు తోడ్పడేలా పార్టీ శక్తుల మోహరింపులో మార్పులు చేస్తూ పార్టీని కాపాడుకోవాలి. పార్టీలోని లోపాలను/తప్పులను, బలహీనతలను, పరిమితులను సరిదిద్దుకుంటూ అధిగమిస్తూ నిజమైన కార్మికవర్గ పార్టీగా, సమరశీల పార్టీగా, బోల్షివిక్ పార్టీగా తీర్చిదిద్దుకుందాం.

**మారిన సామాజిక పరిస్థితుల్లో, తాత్కాలిక వెనకంజ కాలంలో, కార్పెట్ సెక్యూరిటీ మధ్య గెరిల్లాయుద్ధాన్ని-ప్రజాయుద్ధాన్ని సమర్థవంతంగా నడిపేలా, శత్రువు కొనసాగిస్తున్న నిర్ణయాత్మక యుద్ధం నుండి విప్లవోద్యమాన్ని, పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను కాపాడుకునేలా గెరిల్లాయుద్ధాన్ని సాగించేలా పీ.ఎల్.జీ.ఏ.ను తీర్చిదిద్దుకుందాం.**

పీ.ఎల్.జీ.ఏ. గత 3½ సంవత్సరాలుగా తాత్కాలిక వెనకంజకు గురయిన విప్లవోద్యమాన్ని పురోగమింపజేయడానికి గెరిల్లాయుద్ధాన్ని కొనసాగిస్తోంది. మరోవైపు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు 2024 జనవరి నుండి కగార్ పేరుతో విప్లవ ప్రతిఘాతక నిర్ణయాత్మక యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ యుద్ధంలో ఉద్యమ ప్రాంతాల్లో పీ.ఎల్.జీ.ఏ. తీవ్రంగా నష్టాల పాలవుతోంది. గెరిల్లాబేసులతో సహ ఉద్యమ ప్రాంతాలంతటా శత్రువు కార్పెట్ సెక్యూరిటీ

క్యాంపుల్ని విస్తరిస్తూ సంఘటితపడుతున్నాడు. 2019 నుండి 2023 డిసెంబర్ వరకు మావోయిస్టు ఉద్యమ ప్రాంతాల్లో 199 కార్పెట్ సెక్యూరిటీ క్యాంపుల్ని/ఫార్వార్డ్ ఆపరేషనల్ బేస్ క్యాంపుల్ని ఏర్పాటు చేసామని కేంద్ర హోంశాఖ ప్రకటించింది. దీనిప్రకారం ఒక్కో క్యాంపులో 300-500 మంది చొప్పున దాదాపు 60,000-1,00,000 సాయుధ బలగాలు అదనంగా మోహరించబడ్డాయి. 2024 జనవరి నుండి ఇప్పటి వరకు దేశంలో దాదాపు 50 కొత్త క్యాంపుల్ని ఏర్పాటు చేసారు. బస్తర్ ప్రాంతంలో రానున్న రోజుల్లో మరో 29 క్యాంపుల్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. ప్రస్తుతం శత్రువు ప్రధానంగా ఎన్ సర్కిల్ మెంట్ దాడి పద్ధతిని అనుసరిస్తున్నాడు. ఈ దాడిలో శత్రువు ఒక్కో ఆపరేషన్ లో 1500 నుండి 3000 వరకు కమాండో, పారామిలిటరీ, సైనిక బలగాలను మోహరిస్తున్నాడు. ఒక్కో ఆపరేషన్ లో 20-25 గ్రామాల పరిధిని లేదా 10 కి.మీ. పరిధిని చుట్టివేసి, వెతికే, మన బలగాలను నిర్మూలించే పద్ధతిని (కార్డన్, సర్చ్, కిల్) అనుసరిస్తున్నాడు.

పీ.ఎల్.జీ.ఏ. శక్తి, సమర్థతలు, ఆయుధ శక్తి కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థ విస్తరణను-సంఘటితపడడాన్ని నిలువరించగలిగే స్థాయిలో లేవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించిన విప్లవ ప్రతిఘాతక సమాధాన్ వ్యూహాత్మక దాడిని ప్రతిఘటించే రోజుల నుండే పీ.ఎల్.జీ.ఏ.లో కొనసాగుతున్న రాజకీయ, సైనిక, నిర్మాణపరమైన సమస్యల్ని పరిష్కరించుకోవాలి. మారిన సామాజిక పరిస్థితుల్లో, తాత్కాలిక వెనకంజ కాలంలో, కార్పెట్ సెక్యూరిటీ మధ్య గెరిల్లాయుద్ధాన్ని సమర్థవంతంగా నడిపేలా శత్రువు కొనసాగిస్తున్న నిర్ణయాత్మక యుద్ధం నుండి పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకునేలా గెరిల్లాయుద్ధాన్ని సాగించేలా పీ.ఎల్.జీ.ఏ.ను తీర్చిదిద్దుకోవాలి.

మన పీ.ఎల్.జీ.ఏ. పీడిత వర్గ రాజ్యాధికారాన్ని సాధించడం కోసం దోపిడి వర్గాల సాయుధ బలగాలతో పోరాడే సైన్యం. అది తన ప్రధాన కర్తవ్య సాధన కోసం ప్రజలతో సజీవ, ఆత్మీయ సంబంధాలు కలిగి వుంటూ ప్రజల్లో రాజకీయ కృషి చేసేలా, ప్రజల ఉత్పత్తిలో, ప్రజాసంక్షేమంలో పాల్గొనేలా, ప్రజలు తమ రాజ్యాధికార అంగాలను నిర్మించుకోవడానికి తోడ్పడేలా, ప్రజలను సంఘటితం చేయడానికి మాస్ వర్క్ బలగాలకు దన్నుగా ఉండేలా, ప్రజా శత్రువులను అణచివేసేలా మన పీ.ఎల్.జీ.ఏ. పని పద్ధతుల్ని మార్చుకోవాలి.

కార్మికవర్గం నుండి, విద్యార్థి-యువజన-మేధావులతో కూడిన పట్టణ మధ్యతరగతి నుండి పీ.ఎల్.జీ.ఏ.లోకి రిక్రూట్ మెంట్ లేని స్థితిలో దాని కాంపోజిషన్ లో ఆదివాసీ రైతాంగమే ఎక్కువ సంఖ్యలో ఉంది. ఇది ఒక రకంగా సకారాత్మక విషయమే అయినప్పటికీ, ఇది దాని బలహీనత కూడా. ఈ బలహీనతలను వెన్నంటి అందులో రైతాంగ వెనకబాటుతనం నుండి ముందుకు వచ్చే తప్పుడు భావాలు/ఆలోచనలు, తప్పుడు ఆచరణ కొనసాగుతోంది. ఈ సమస్యను అధిగమించే వర్గపోరాట కృషిని చేపట్టాలి.

పీ.ఎల్.జీ.ఏ.లో క్రమశిక్షణా రాహిత్యం, నైతిక సమస్యలు, ఉద్యమం నుండి పారిపోవడం,

సరెండర్ కావడం, ద్రోహులుగా మారడం ఒక ముఖ్యమైన సమస్య. శత్రు దాడిలో మన బలగాలు నష్టపోకుండా కాపాడుకుంటూ, మన ప్రతిఘటనా చర్యల ద్వారా శత్రువును దెబ్బతీస్తూ, ప్రజాయుద్ధ నిర్వహణపై మన బలగాలను ఎడ్యుకేట్ చేస్తూ ఈ సమస్యను పరిష్కరించుకోవాలి.

గెరిల్లాయుద్ధాన్ని ప్రధానంగా చిన్న, వికేంద్రీకృత చర్యల ద్వారా సాగించేలా, అవకాశం వచ్చినపుడు బలగాల్ని కేంద్రీకరిస్తే త్వరలోనే వికేంద్రీకరించేలా మన యుద్ధ విన్యాసాలుండాలి.

స్థానిక కమాండర్ల/కమాండ్ల చొరవపై ఆధారపడి గెరిల్లాయుద్ధాన్ని సాగించడానికి భిన్నంగా పై కమాండర్ల/కమాండ్లపై ఆధారపడేలా స్థానిక సప్లయిల ఆధారంగా గెరిల్లాయుద్ధాన్ని సాగించడానికి భిన్నంగా పై కమిటీలు/కమాండ్లు అందించే సప్లయిల ఆధారంగా గెరిల్లాయుద్ధాన్ని సాగించేలా మన యుద్ధ నిర్వహణ ఉంటోంది. దీంతో స్థానిక గెరిల్లా బలగాల, కమాండర్ల చొరవ పెరగదు, ప్రజలపై ఆధారపడి సప్లైల్ని సమకూర్చుకునే పద్ధతి అభివృద్ధి కాదు. స్థానిక కమాండర్ల చొరవపై ఆధారపడి, స్థానిక సప్లైలపై ఆధారపడి గెరిల్లాయుద్ధం సాగించేలా కృషి చేయాలి.

పార్టీ నిర్దేశిత రాజకీయ కర్తవ్యాల సాధన కోసం ప్రజాయుద్ధం సాగుతుంది. ఉద్యమ బలాన్ని బట్టి ప్రజాయుద్ధం గెరిల్లాయుద్ధం, మొబైల్ యుద్ధం, స్థావర యుద్ధాల ద్వారా సాగుతుంది. కాబట్టి ప్రజాయుద్ధం మొదట రాజకీయ కర్తవ్యానికి సంబంధించినది. అది కేవలం మిలిటరి సంబంధించిన అంశం కాదు. ప్రజాయుద్ధం విస్తృతంగా-తీవ్రంగా సాగాలంటే మొదట వర్గ పోరాటం విస్తృతంగా-తీవ్రంగా సాగి ప్రజాపునాది పెంపొందాలి. ఆ ప్రజాపునాది ఆధారంగా ప్రజాయుద్ధం సాగడమే కాకుండా వర్గపోరాటానికి దన్నుగా ఉంటుంది. ఈ రకంగా వర్గపోరాటం-ప్రజాయుద్ధం పరస్పర ఆధారితాలు. అందుకే మారిన సామాజిక పరిస్థితుల్లో, తాత్కాలిక వెనకంజ కాలంలో, కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతాల్లో వర్గ పోరాటాన్ని సమర్థవంతంగా నడిపేలా పార్టీ తనను తీర్చిదిద్దుకుని పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలను తీర్చిదిద్దడం ప్రాథమికమైన విషయం. మారిన సామాజిక పరిస్థితుల్లో వర్గపోరాటాన్ని సాగించే కృషిలో పీ.ఎల్.జీ.ఏ. భాగస్వామి కావాలి. మాస్ వర్క్ యూనిట్లు, కంబాట్ యూనిట్లు సమన్వయంతో పని చేయడానికి వీలుగా రోజువారీ జీవితంలో గానీ, ప్రతిఘటన కార్యక్రమాల్లో గానీ అవసరమైన సమన్వయ నిర్మాణాలను, పద్ధతులను ఏర్పాటు చేసుకోవాలి. పరస్పర మద్దతుతో మాస్ వర్క్ ను, మిలిటరీ వర్క్ ను నడిపించాలి.

డీకే సహా ఉద్యమ ప్రాంతాలంతటా రిక్రూట్ మెంట్ తగ్గిన స్థితి, కొన్ని రాష్ట్రాల్లో (డీకేలో కూడా కొన్ని డివిజన్లలో) లేని స్థితి, డీకే నుండి బలగాలను రిట్రీట్ కూడ చేస్తున్న నేపథ్యంలో, పీ.ఎల్.జీ.ఏ. ఫార్మేషన్లను పునర్వ్యవస్థీకరించుకోవాలి. ఇందులో భాగంగా మునుపటి మన తీర్మానం ప్రకారం నలుగురి-నలుగురితో కూడిన రెండు గ్రూపులున్న యూనిట్ ను దళం/సెక్షన్ గా, రెండు సెక్షన్లతో  కూడిన యూనిట్ ను ప్లాటూన్ గా, రెండు ప్లాటూన్లు, ఒక సెక్షన్ హెడ్ క్వార్టర్స్ తో కూడిన యూనిట్ ను కంపెనీగా వర్గీకరించుకోవాలి. ఈ సంఖ్యలో నిలబెట్టలేని యూనిట్లను రద్దు చేసుకుని మిగతా వాటిని పునర్వ్యవస్థీకరించుకోవాలి. పునర్వ్యవస్థీకరించిన

బలగాలకు రాజకీయ, మిలిటరీ, నిర్మాణ తర్ఫీదునందిస్తూ సుశిక్షితమైన ప్రజా గెరిల్లా బలగాలుగా తీర్చిదిద్దుకోవాలి.

ప్రస్తుతం కార్పెట్ సెక్యూరిటి విస్తరించి–సంఘటితపడ్డ స్థితిలో రీజినల్ కమాండ్లు, రీజినల్ బలగాలు రీజియన్ వ్యాప్తంగా సమన్వయంతో పని చేసే స్థితి లేదు. ఈ స్థితిలో సీ.ఆర్.సీ., ఈ.ఆర్.సీ.లను రద్దు చేసుకోవాలి. తెలంగాణ, ఏఓబీ, బీజేల్లోని రీజినల్ బలగాలను సంబంధిత రాష్ట్ర కమిటీలకు అప్పగించాలి/వాటిని రాష్ట్ర బలగాలుగా మార్చాలి. ఒడిశాలోని కంపెనీ బలగాలను ఆ రాష్ట్రకమిటీకి అప్పగించాలి. రీజినల్ కమాండ్లు రద్దవుతున్న స్థితిలో పీ.ఎల్.జీ.ఏ.–ప్రజాయుద్ధ సమస్యలను అధ్యయనం చేసి గైడెన్స్ ఇవ్వడానికి, శత్రుదాడిని అధ్యయనం చేస్తూ ఆత్మరక్షణ–దాడి ఎత్తుగడలను రూపొందించడానికి పీ.ఎల్.జీ.ఏ. యూనిట్లు ఉన్న రాష్ట్రాల్లో రాష్ట్ర కమిటీల్లో ఒకరు మిలిటరీ రంగ బాధ్యులుగా పని చేయాలి. రాష్ట్రాల మిలిటరీ రంగ బాధ్యులు సీఎంసీ సభ్యులు సమన్వయంతో పీ.ఎల్.జీ.ఏ.–ప్రజాయుద్ధ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.

డీకే, బీజే, తూ.బి.–ఈ.ఝా.ల్లో రాష్ట్ర మిలిటరీ కమిషన్లను కొనసాగించాలి. ఈ ప్రాంతాల్లో సబ్ జోనల్, డివిజనల్, ఏరియా కమాండ్స్ ను, మిలిషియా కమాండ్స్ ను కొనసాగించాలి.

తగ్గిన ప్రజాపునాదిని, పెరిగిన కార్పెట్ సెక్యూరిటిని గమనంలో ఉంచుకుని మాస్ వర్క్ బలగాలు, కంబాట్ బలగాలు నిరంతరం కదలికలో ఉండాలి. రహస్య పని విధానం అమలులో, గెరిల్లా యుద్ధ నియమాల అమలులో ఇప్పటి వరకు చేసిన పొరపాట్లను తక్షణమే మార్చుకోవాలి. రహస్యం, వేగం, నిరంతర అప్రమత్తత, స్థలమార్పిడి ఎత్తుగడలను దృఢ సంకల్పంతో అమలు చేయాలి. 'శత్రువు పురోగమిస్తున్నపుడు మనం తిరోగమిస్తాం; శత్రువు మకాం వేసుకున్నపుడు చికాకుపరుస్తాం; శత్రువు అలసిపోయినపుడు దాడి చేస్తాం, శత్రువు వెనుతిరిగిపోతున్నపుడు వెంటబడి తరుముతాం' అనే మావోయిస్టు గెరిల్లా యుద్ధ ఎత్తుగడలను ఆచరించాలి. ప్రస్తుతం శత్రువు చేస్తున్న ఎన్ సర్కిల్ మెంట్ దాడిలో నష్టపోకుండా ఉండడం కోసం శత్రువు దాడికి వచ్చాడని తెలిసిన వెంటనే మాస్ వర్క్ బలగాలు, కంబాట్ బలగాలు ఎన్ సర్కిల్ మెంట్ పరిధి ఆవలికి వెనక్కు తగ్గాలి. ఆ తర్వాత శత్రువు తిరిగిపోతున్నపుడు వాడి బలహీనతలను గుర్తించి శక్తిమేరకు ప్రతిఘటించాలి. లేదా ఆయా ఏరియాల ప్రజాపునాది, పీ.ఎల్.జీ.ఏ. బలగాల యుద్ధ సామర్థ్యం, టెర్రయిన్ ఆధారంగా తగిన ఎత్తుగడలను చేపట్టాలి.

ప్రస్తుతం ప్రజాపునాది తగ్గిన, పీ.ఎల్.జీ.ఏ. బలం తగ్గిన స్థితిలో ఉద్యమ ప్రాంతాలంతటా కార్పెట్ సెక్యూరిటీ విస్తరించి, మరింతగా విస్తరించనున్న స్థితిలో చిన్న–వికేంద్రీకృత చర్యల రూపంలో శక్తిమేరకు గెరిల్లాయుద్ధాన్ని కొనసాగించాలి. ఆత్మరక్షణ ఎత్తుగడల్లో భాగంగా మాస్ వర్క్ లోని బలగాలయినా, కంబాట్ బలగాలయినా శత్రువు దాడి చేస్తే ప్రతిఘటించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలి. చిన్న, వికేంద్రీకృత చర్యల రూపంలో చురుకైన ఆత్మరక్షణ యుద్ధాన్ని సాగించాలి.

చిన్న-వికేంద్రీకృత రూపంలో గెరిల్లాయుద్ధాన్ని సాగించడానికి గెరిల్లా బెటాలియన్ కంపెనీలుగా, ప్లాటూన్లుగా, సెక్షన్లుగా విడిపోవాలి. కంపెనీలు ప్లాటూన్లుగా, సెక్షన్లుగా, గ్రూపులుగా/టీములుగా విడిపోయి; ప్లాటూన్లు సెక్షన్లుగా, గ్రూపులుగా/టీములుగా విడిపోయి; దళాలు/సెక్షన్లు గ్రూపులుగా విడిపోయి గెరిల్లాయుద్ధాన్ని సాగించాలి. రెక్కీ, యుద్ధసామగ్రి సేకరణ వగైరా అన్నీ సన్నాహాలు సకాలంలో పూర్తి చేసుకుని విజయానికి గ్యారంటీ ఉన్నపుడు నిర్దిష్ట పరిస్థితులను బట్టి బలగాలను కేంద్రీకరించి, త్వరగా కేంద్రీకృత చర్యను ముగించుకుని బలగాలు వెంటనే వికేంద్రీకరించబడాలి. యుద్ధచర్యలు లేని సమయాల్లో వాటి సన్నాహక కృషి కోసం ఇదే పద్ధతుల్లో వికేంద్రీకృత యూనిట్లుగా ఉంటూ పని చేయాలి.

కార్పెట్ సెక్యూరిటీ మధ్య వేగవంతమైన, రహస్య కదలికలు సాగించడానికి పీ.ఎల్.జీ.ఏ. చిన్న యూనిట్లుగా, వికేంద్రీకృత యూనిట్లుగా ఆపరేట్ కావడం అనుకూల అంశమే అయినప్పటికీ, వాటి ఫైర్ పవర్, కంబాట్ శక్తి తక్కువగా ఉండడంతో వాటిని దెబ్బతీయడానికి శత్రువుకు సాపేక్షికంగా అనుకూలతలు పెరుగుతాయి. కాబట్టి చిన్న, వికేంద్రీకృత యూనిట్లకున్న అనుకూల, ప్రతికూలతలను పరిగణనలోకి తీసుకుని పనిచేయాలి. గత కొద్ది సంవత్సరాలుగా కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతాల్లో చిన్న యూనిట్లు దెబ్బతినిపోవడానికి కారణమైన అంశాలను సమీక్షించుకుని వాటిని నివారించేలా మన పని పద్ధతులను రూపొందించుకోవాలి.

యుద్ధంలో ఒక చర్య, క్యాంపెయిన్ లేదా మొత్తం యుద్ధం ఆత్మరక్షణ-దాడి, తిరోగమనం-పురోగమనం, ఓటమి-గెలుపు అనే క్రమం గుండా సాగుతాయి. అయితే యుద్ధస్థితిలో జరిగే పరిణామాల ఆధారంగా యుద్ధాన్ని పురోగమింపజేయలేని స్థితి తలెత్తినపుడు తిరోగమన ఎత్తుగడలను చేపడుతాం. దీని లక్ష్యం ఓటమిని నివారించి, శక్తులను కాపాడుకుని తిరిగి యుద్ధాన్ని పురోగమింపచేసి గెలవడానికి తోడ్పడడం. ప్రజాయుద్ధంలో అంతిమ విజయం సాధించే వరకు మన బలగాల రక్షణకు ఆయుధ సంపత్తిని కాపాడుకోవడానికి ప్రాధాన్యతనిచ్చి యుద్ధాన్ని నడుపుతాం. అందుకే మావో యుద్ధంలో వీలైన మేరకు మన బలగాలను కాపాడుకోవడం, వీలైనంత ఎక్కువగా శత్రువును నిర్మూలించేలా యుద్ధాన్ని నడపడమే సరైన యుద్ధ నిర్వహణా పద్ధతి అని చెప్పాడు.

ప్రజాయుద్ధం జరిగే ఒక ప్రాంతం (యుద్ధఫ్రంట్) నుండి ప్రధాన బలగాలను, పార్టీ, మిలిటరీకి చెందిన ప్రధాన నాయకత్వాన్ని, అత్యధిక బలగాలను రిట్రీట్ చేస్తే అది వ్యూహాత్మక రిట్రీట్ (తిరోగమనం). అలాగే ఒక యుద్ధ ఫ్రంట్ నుండి దీర్ఘకాలం పాటు మన బలగాలను రిట్రీట్ చేస్తే అది వ్యూహాత్మక రిట్రీట్.

ఒక యుద్ధ ఫ్రంట్ నుండి ప్రధాన బలగాలను కాకుండా ఇతర బలగాలను పార్టీ, పీ.ఎల్.జీ.ఏ.కు చెందిన ప్రధాన నాయకత్వాన్ని కాకుండా ఇతర నాయకత్వ శక్తుల నుండి కొద్దిమందిని, అత్యధిక బలగాలను కాకుండా కొద్ది బలగాలను రిట్రీట్ చేస్తే అది ఎత్తుగడలపరమైన రిట్రీట్. యుద్ధరంగం నుండి సీజనల్ గా గానీ, కొద్దికాలం పాటు గానీ రిట్రీట్

చేస్తే అది కూడా ఎత్తుగడలపరమైన రిట్రీటే.

ఈ సైద్ధాంతిక నియమాలను గమనంలో ఉంచుకుని ప్రస్తుతం డీకేలో కార్పెట్ సెక్యూరిటీ గెరిల్లాబేసుల్లోకి కూడా విస్తరించి సంఘటితపడ్డ స్థితిలో అది దెబ్బతిన్న గెరిల్లాజోన్ గా మారిన స్థితిలో ఎత్తుగడల పరమైన రిట్రీట్ లో భాగంగా అక్కడి నుండి కొన్ని బలగాలను ఇతర ప్రాంతాలకు రిట్రీట్ చేయాలి. కేంద్రకమిటీ రూపొందించిన వ్యూహాత్మక పథకాన్ని (2020) గమనంలో ఉంచుకుని, సెంట్రల్ రీజియన్ లోని డీకే కు, పరిసర జోన్లకున్న అంతస్సంబంధాలను గమనంలో ఉంచుకుని డీకే నుండి రిట్రీట్ చేసే బలగాలను ....., ....., ....., ...... ప్రాంతాలకు రిట్రీట్ చేయాలి. బీజే, తూ.బి.–ఈ.ఝా. ప్రాంతాల నుండి పరిమితంగానయినా బలగాలను ......నికి రిట్రీట్ చేయాలి.

డీకే నుండి బలగాలను రిట్రీట్ చేస్తే ఆ ఉద్యమం ఆ మేరకు బలహీనపడే అవకాశం ఉంటుందనేది వాస్తవమే. అయితే బలగాల రక్షణకు ప్రాధాన్యత నివ్వాల్సిన రీత్యా దానికి సిద్ధపడే డీకే ఉద్యమాన్ని నడపాలి. డీకే నుండి ఇతర ప్రాంతాలకు బలగాలను రిట్రీట్ చేసిన స్థితిలో ఉన్న బలగాల మోహరింపులో (పార్టీ కమిటీల్లో, డివిజన్లలో, ఫార్మేషన్లలో) అవసరమైన మార్పులు చేసుకోవాలి.

కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతాల్లో గెరిల్లాయుద్ధాన్ని సాగించడంలో భాగంగా ప్రజా మిలిషియాను నిర్మించి, సాంప్రదాయక ఆయుధాలతో సాయుధం చేస్తూ, నిరంతర రాజకీయ కృషి ద్వారా వాటిని మెరుగ్గా పని చేయించాలి. ప్రధాన, ద్వితీయ బలగాల నుండి కొన్ని బలగాలను ప్రజా మిలిషియాలో మోహరించి గెరిల్లాయుద్ధాన్ని సాగించాలి. ప్రధాన, ద్వితీయ బలగాల దన్నుతో ప్రజా మిలిషియానూ, ప్రజా మిలిషియా పునాదిపై ఆధారపడి ప్రధాన, ద్వితీయ బలగాలను సమన్వయించి గెరిల్లాయుద్ధాన్ని నడపాలి.

**మారిన సామాజిక పరిస్థితుల్లో, శత్రువు కొనసాగిస్తున్న నిర్ణయాత్మక యుద్ధాన్ని విఫలం చేయడానికి తోడ్పడేలా ప్రజా పోరాటాలను తీవ్రతరం చేద్దాం, ప్రజాసంఘాలను, ఐక్యసంఘటనను బలోపేతం చేసుకుందాం.**

విప్లవాన్ని విజయవంతం చేయడానికి ప్రారంభం నుండి అంతిమ విజయం వరకు పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటనల్ని బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగాలి. విప్లవోద్యమ తాత్కాలిక వెనకంజ స్థితి ఫలితంగా ప్రస్తుతం పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటనలు బలహీనంగానే ఉన్నాయి. ఈ స్థితిలో శత్రువు పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటనల్ని నిర్మూలించి విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి కగార్ దాడిని కొనసాగిస్తున్నాడు. ఈ దాడిని విఫలం చేసి, ఓడించడానికి తోడ్పడేలా పట్టణ, మైదాన, అటవీ ప్రాంతాల్లో ప్రజాసంఘాలను, ఐక్యసంఘటనను బలోపేతం చేసుకుందాం. ప్రజాసంఘాలను, ఐక్యసంఘటనను బలోపేతం చేయడానికి ప్రజా పోరాటాలను–వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయాలి. ప్రజా పోరాటాల్లో కదిలే యువతీ యువకులను ఆక్టివిస్టు గ్రూపుల్లో సంఘటితం చేయాలి, అందులో నుండి పార్టీ సభ్యులను

తయారు చేసుకుని పార్టీ సెల్స్ ను విస్తృతం చేయాలి, వాటి నుండి పీఆర్ లను తయారు చేసుకోవాలి, పీఆర్ లను ఏసీఎంలుగా అభివృద్ధి చేసుకోవాలి, వారిలో కొందరిని ఐక్యసంఘటనను నడిపే నాయకులుగా తయారు చేసుకోవాలి, ప్రజా పోరాటాల్లో కదులుతున్నవారిలో గణనీయమైన భాగాన్ని పీ.ఎల్.జీ.ఏ.లోకి భర్తీ చేసుకోవాలి, ప్రజాసంఘాల సభ్యత్వాన్ని పెంచాలి, మరిన్ని బహిరంగ ప్రజాస్వామిక సంఘాల్ని ఏర్పాటు చేయాలి–వాటిని విస్తరింపచేయాలి, ఈ పోరాటాల్లో కదిలేవారిని పార్టీ కార్యకర్తలుగా తయారు చేసుకుని పట్టణ, మైదాన ప్రాంతాలను ఆర్గనైజ్ చేయాలి.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా బహిరంగ, చట్టబద్ధ పోరాట, నిర్మాణ రూపాల ద్వారా కొనసాగుతున్న ప్రజా ఉద్యమాలలో, ప్రజాసంఘాల్లో, ఐక్యసంఘటన నిర్మాణాల్లో రాజకీయంగా, నిర్మాణపరంగా తలెత్తుతున్న తప్పుడు ధోరణులను సరిదిద్దుకోవాలి. బహిరంగ, చట్టబద్ధ ప్రజాసంఘాలను, ప్రజా ఉద్యమాలను మరింత విస్తృతం–సంఘటితం చేసి సమరశీల శక్తిగా అభివృద్ధి చేయాలి.

ఈ ఉద్యమాల్లోని, సంఘాల్లోని పురోగామి, క్రియాశీల, సమరశీల శక్తులతో పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను సంఘటితం (కన్సాలిడేట్) చేసుకోవాలి. బహిరంగ ప్రజాసంఘాలు కొనసాగిస్తున్న ప్రజాపోరాటాలను పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల సంఘటితీకరణకు మంచి వనరుగా ఉపయోగించుకోవడంలోని బలహీనతలను, పరిమితిని అధిగమించడం కోసం ఆ పోరాటాలు కొనసాగే సమయాల్లో కేవలం ఆ పని కోసమే కేటాయించిన కొద్దిమంది కామ్రేడ్స్ కాకుండా అన్ని స్థాయిల పార్టీ కమిటీల్లోని అత్యధిక కామ్రేడ్స్ ఈ సంఘటితీకరణ (కన్సాలిడేషన్) క్యాంపెయిన్ లో భాగస్వాములు కావాలనే గుణపాఠం తీసుకోవాలి. కార్పెట్ సెక్యూరిటీ మధ్య బహిరంగ సంఘాలను నిర్మిస్తూనే రహస్యంగా పని చేస్తూ స్థానిక స్థాయి వర్గపోరాటంలో ప్రజలకు నాయకత్వం అందించేలా రహస్య ప్రజాసంఘాలను క్రియాశీలంగా పని చేయించాలి. పట్టణాల్లో, మైదానాల్లో కూడా బహిరంగ సంఘాలతో పాటు రహస్య ప్రజాసంఘాల్ని నిర్మించి క్రియాశీలంగా పని చేయించాలి.

కార్పెట్ సెక్యూరిటీ సంఘటితపడ్డ పరిస్థితుల్లో సమన్వయించి నడపడం సాధ్యంకాని స్పెషల్ జోన్ స్థాయి/స్పెషల్ ఏరియాస్థాయి ప్రజాసంఘాల కమిటీలను రద్దు చేసుకుని ప్రధానంగా గ్రామ, ఏరియా ప్రజాసంఘాలను వీలైన చోట డివిజనల్ ప్రజాసంఘ కమిటీలను చురుగ్గా పని చేయించాలి.

వ్యూహాత్మక ఐక్యసంఘటనగా ఉనికిలోకి వచ్చిన ఆర్.పీ.సీ.లు ప్రస్తుతం డీకేలో తప్ప ఎక్కడా పని చేయడం లేదు. డీకేలో కూడా గెరిల్లాబేసుల్లోకి కార్పెట్ సెక్యూరిటీ విస్తరణతో అవి బలహీనపడ్డాయి. ఈ స్థితిలో జనతన సర్కార్లను సంఘటితం చేసుకుంటూ రహస్యంగా పని చేయించాలి. డివిజనల్ జనతన సర్కార్లు గతంలాగా ప్రజారాజ్యాధికారాన్ని అమలు చేయగలిగే స్థితి లేనప్పటికీ శత్రు వర్గాలకు వ్యతిరేకంగా విప్లవ ప్రజానీకాన్ని సమైక్యంగా నడిపించడం కోసం, శత్రువు కొనసాగిస్తున్న నరసంహారాలకు వ్యతిరేకంగా ప్రజానీకాన్ని కదిలించడం కోసం,

ఎప్పటికపుడు రాజకీయ కార్యక్రమాన్ని ప్రజల ముందుంచడం కోసం వాటిని నడిపించడం అవసరం. దెబ్బతిన్న ప్రజా రాజ్యాధికారాన్ని తిరిగి నిర్మించుకోవడం కోసం ప్రజలను చైతన్యవంతం చేసే, సంఘటితం చేసే కృషి ద్వారానే 'సీవద్ నెల్లతా నార్' అనే పాలకవర్గాల విప్లవ ప్రతిఘాతక కార్యక్రమాన్ని విఫలం చేయగలుగుతాం.

కేంద్ర పీఓఆర్ (2020) గైడెన్స్ ప్రకారం – దేశవ్యాప్తంగా దెబ్బతింటున్న/దెబ్బతిన్న ప్రజాసంఘాలను పునర్నిర్మాణం చేయాలి, దెబ్బతిన్న ప్రజాపునాదిని తిరిగి బలోపేతం చేసుకోవాలి.

దేశవ్యాప్తంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలపై ప్రజా పోరాటాలలో కదులుతున్న ప్రజానీకాన్ని వర్గ, సెక్షనల్ సంఘాల్లో సంఘటితం చేయాలి, వాటిని సామ్రాజ్యవాద, సీబీబీ, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాల రాజకీయాలతో చైతన్యవంతం చేస్తూ సమరశీల పోరాటాలుగా పెంపొందిస్తూ, సాయుధ పోరాట స్థాయికి అభివృద్ధి చేయాలి, వాటి ఆధారంగా విశాల మైదాన ప్రాంతాల్లో, పట్టణాల్లో పార్టీని అభివృద్ధి చేసుకోవాలి.

స్థానిక స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు మధ్యస్థ సెక్షన్లను మనవైపు నిలబెట్టుకోవాలి, ప్రధాన శత్రువులను ఒంటరి చేస్తూ, విప్లవోద్యమ పురోగమనానికి తోడ్పడేలా, శత్రువుల మధ్యనున్న వైరుధ్యాలను ఉపయోగించుకోవాలి, మిత్ర శక్తులను నిలబెట్టుకోవాలి. ఈ అవగాహనతో వేర్వేరు సమస్యలపై వేర్వేరు రూపాల్లో ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటన వేదికల్ని నిర్మించాలి.

దేశంలోని ఆదివాసీ ప్రాంతాలంతటా ఆదివాసీ ప్రజాస్వామిక స్వయంప్రతిపత్తి కోసం విశాలమైన ప్రజా ఉద్యమాల్ని నిర్మించాలి. ఇందులో భాగంగా ఉద్యమ బలాబలాల ఆధారంగా 5వ షెడ్యూల్, గ్రామసభ, 6వ షెడ్యూల్ అమలు కోసం పోరాటాలు చేపట్టాలి. 'జాతుల సమస్యపై మన వైఖరి' డాక్యుమెంట్ అందించిన గైడెన్స్ లో రాష్ట్రకమిటీలు తక్షణమే ఈ సమస్యపై రాజకీయ కార్యక్రమాల్ని రూపొందించి, తగిన నిర్మాణాల్ని ఏర్పరచాలి.

పార్టీ యూనిట్లు వున్న అన్ని రాష్ట్రాల్లో వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయడంలో భాగంగా రాజకీయ సమస్యలపై కేంద్రీకరిస్తూ ప్రజల్ని వర్గపోరాటంలో కదిలించాలి.

ప్రజాసంఘాలు క్రియాశీలంగా పని చేయడం కోసం అందులో పార్టీ ఫ్రాక్షన్లను నిర్మించాలి. ప్రజా పోరాటాల్లో కదిలేవారితో ఆక్టివిస్టు గ్రూపులు ఏర్పాటు చేయాలి. వారిని పార్టీ సభ్యులుగా ఎదిగించుకుని వారి ఆధారంగా పార్టీ సెల్స్, పీఆర్ లను, పార్టీ కమిటీలను నిర్మించుకోవాలి. ప్రజా పోరాటాలను, ప్రజాసంఘాలను సరిగా నడపడానికి పార్టీ వ్యవస్థను తప్పనిసరిగా నిర్మించుకోవాలి. ప్రజా పోరాటాలు, ప్రజాసంఘాలు మన మౌలిక పంథా ప్రకారం పని చేయడంలో ఎప్పటికపుడు వాటిలో తలెత్తే తప్పుడు సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ ధోరణులకు వ్యతిరేకంగా ఎడుకేషన్ అందించడం అవసరం. మన విప్లవోద్యమ చరిత్రలో ఈ పని సకాలంలో, సరిగా చేసిన చోట/సమయాల్లో అవి సరిగా పని చేసి విప్లవోద్యమ పురోగమనానికి తోడ్పడ్డాయి. లేనపుడు నకారాత్మక ఫలితాలు వచ్చాయి. గత కొద్ది సంవత్సరాలుగా ప్రజాసంఘాల్లో పోస్ట్ మాడర్నిస్టు, అంబేద్కరిస్టు సైద్ధాంతిక, రాజకీయ ధోరణుల ప్రభావం, స్త్రీ–పురుష సంబంధాలపై

తప్పుడు సిద్ధాంత ప్రభావం ఉంది. వీటిని సరిదిద్దుకోవాలి.

**ప్రియమైన కామ్రేడ్స్,**

కేంద్ర పీఓఆర్ (2020) రూపొందించిన తక్షణ కర్తవ్యాల సాధన కోసం గత 3½ సంవత్సరాలుగా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలు చేసిన రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిని సమీక్షించి నేటి ఉద్యమ స్థితిని అంచనా వేసాం. దీర్ఘకాలంగా పార్టీలో, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల్లో ఉన్న తప్పుడు ధోరణులను/ అన్యవర్గధోరణులను సరిదిద్దుకోని ఫలితంగా, శత్రువు కొనసాగిస్తున్న నిర్ణయాత్మక యుద్ధం ఫలితంగా విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజ స్థితిలోనే కొనసాగుతున్నది. డీకే, బీజే, తూ.బి.–ఈ.ఝా. గెరిల్లాజోన్లు దెబ్బతిన్న గెరిల్లాజోన్లుగా మారాయి. మిగతా ఉద్యమ ప్రాంతాల్లో అభివృద్ధి లేక ఎర్రప్రతిఘటనా ప్రాంతాలుగానే కొనసాగుతున్నాయి. 2యూ, ఉత్తర ఛత్తీస్ గఢ్ పూర్తిగా తెల్ల ప్రాంతాలుగా మారిపోయాయి. మిగతా ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లో కొన్ని భాగాలు డీకే, బీజే, తూ.బి–ఈ.ఝా లోని కొన్ని భాగాలు పూర్తిగా శత్రు నియంత్రణలోకి వెళ్లి తెల్ల ప్రాంతాలుగా మారిపోయాయి. ఈ స్థితిలో ''పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం. డీకే, బీజే, తూ.బి.–ఈ.ఝా.లలో దెబ్బతిన్న గెరిల్లాజోన్లను పునర్నిర్మిద్దాం, దేశవ్యాప్తంగా పట్టణ, మైదాన, అటవీ ప్రాంతాల్లో మన శక్తిమేరకు నిరంతరం ప్రజాపునాదిని పెంపొందించుకుంటూ, స్వీయాత్మక శక్తులను అభివృద్ధి చేసుకుంటూ వర్గపోరాటాన్ని, ఎర్రప్రతిఘటనా ప్రాంతాలను, గెరిల్లాయుద్ధాన్ని అభివృద్ధి చేద్దాం. దేశవ్యాప్తంగా పాక్షిక సమస్యలపై, రాజకీయ సమస్యలపై స్పాంటేనియస్ గా సాగుతున్న ప్రజా పోరాటాలను సంఘటిత ఉద్యమాలుగా అభివృద్ధి చేద్దాం'' అని తక్షణ, ప్రధాన, కేంద్ర కర్తవ్యాన్ని మార్చుకుందాం. ఈ కర్తవ్యాన్ని అనుసరించి సాగే కృషి విముక్తి ప్రాంతాల లక్ష్యానికి తోడ్పడాలి.

ఈ కేంద్ర కర్తవ్యంతో పాటు, 2020 సీసీ పీఓఆర్ నిర్దేశిత తక్షణ రాజకీయ, నిర్మాణ, సైనిక, ఐక్యసంఘటన, పట్టణ కర్తవ్యాల్లో అవసరమైన మార్పులు చేసుకుని వాటి సాధన కోసం కృషి చేద్దాం.

ఈ కర్తవ్యాలను సరిగ్గా, సమర్థవంతంగా అమలు చేయడం కోసం పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల్లో కొనసాగుతున్న అన్యవర్గ ధోరణులను సరిదిద్దుకోవాలి. దీర్ఘకాలంగా విప్లవోద్యమం ఎదుర్కొంటున్న సైద్ధాంతిక, రాజకీయ, సైనిక, నిర్మాణపరమైన సమస్యలను ఇందులో పేర్కొన్నాం. వీటికి ప్రధాన బాధ్యత వ్యూహాత్మక నాయకత్వ కమిటీలుగా కేంద్ర, రాష్ట్ర కమిటీలదే. మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల్లో అనుభవవాద స్వీయాత్మకత, పిడివాద స్వీయాత్మకత రూపాల్లో స్వీయాత్మకత కొనసాగుతోంది. దీన్ని వెన్నంటి మన ఆచరణలో తప్పులు/పొరపాట్లు, బలహీనతలు, అన్యవర్గధోరణులు కొనసాగుతున్నాయి. పార్టీలో నిరంతరం కార్మికవర్గ విప్లవకర ఆలోచనలకు/భావాలకు, బూర్జువా, పెటీబూర్జువా, రైతాంగ ఆలోచనలకు/భావాలకు ఘర్షణ/పోరాటం జరుగుతూనే ఉంటుంది. సమావేశాల చర్చల్లో,

ఆచరణలో వాటి మధ్య నిరంతరం ఘర్షణ కొనసాగుతూనే ఉంటుంది. ఇవి క్రమంగా ధోరణులుగా మారతాయి. అవి మరింత సంఘటితపడితే పంథాలుగా అభివృద్ధి చెందుతాయి. ప్రస్తుతం మన విప్లవోద్యమంలో, పార్టీలో తప్పుడు ధోరణులున్నాయి, కానీ తప్పుడు పంథాలు లేవు. అందుకే మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్ నిర్దేశిత కర్తవ్యాల సాధనకు అడ్డంకిగా నిలిచే అన్యవర్గ ధోరణుల దిద్దుబాటు క్యాంపెయిన్ చేపట్టింది. దాని ప్రాధాన్యత గుర్తించి అన్యవర్గ ధోరణులను సరిదిద్దుకోవడంలో విఫలమైన ఫలితంగానే దేశవ్యాప్త విప్లవోద్యమం తీవ్రమైన నష్టాల పాలై 2012 నాటికి గడ్డు స్థితిలోకి వెళ్లింది. దీన్ని సమీక్షించిన సీసీ 2013లో బోల్షివీకరణ క్యాంపెయిన్ ను చేపట్టింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో, కొన్ని ఫలితాలు సాధించాం. ఈ క్యాంపెయిన్ ను కొనసాగించని ఫలితంగా దేశవ్యాప్త విప్లవోద్యమంలో, పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనల్లో మరోసారి తప్పుడు ధోరణులు బలపడ్డాయి. అందుకే దేశవ్యాప్త విప్లవోద్యమం గడ్డు స్థితికి, తాత్కాలిక వెనకంజకు దారితీయడానికి ముఖ్య కారణాల్లో ఒకటైన కార్మికవర్గేతర తప్పుడు ఆలోచనలను/భావాలను, ధోరణులను, తప్పుడు ఆచరణను సరిదిద్దుకోకుంటే విప్లవానికి అనుకూలంగా పెంపొందుతున్న భౌతిక పరిస్థితిని సద్వినియోగం చేసుకోలేం. శత్రుదాడుల్లో నష్టాలను నివారించలేం. పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలను, విప్లవోద్యమాన్ని కాపాడుకునేందుకు ఈ తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా దిద్దుబాటు క్యాంపెయిన్ ను చేపడుదాం. అన్యవర్గ ధోరణులను సరిదిద్దుకోవడం అంటే వాటికి కారణమైన ఆలోచనా పద్ధతిని మార్చుకోవడం, దాన్ని వెన్నంటి తప్పుడు పనిశైలిని సరిదిద్దుకోవడం. కాని గత క్యాంపెయిన్లలో తప్పుడు ఆలోచనా పద్ధతిని, తప్పుడు పనిశైలిని మార్చుకోవడంపై కేంద్రీకరించని ఫలితంగా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాం. దాన్ని గుణపాఠంగా తీసుకుని ఈసారి దిద్దుబాటు క్యాంపెయిన్ ను సఫలం చేద్దాం. దేశవ్యాప్తంగా పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను పునర్నిర్మిద్దాం. పట్టణ, మైదాన ఉద్యమాలను పునర్నిర్మిద్దాం. బలమైన ప్రజాపునాదిని పెంపొందిద్దాం. వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ, దానిలోని పురోగామి, క్రియాశీల, సమరశీల శక్తుల ఆధారంగా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలను బలోపేతం చేసుకుందాం. విప్లవ ప్రతిఘాతక శత్రు దాడుల మధ్య ఈ కృషి చేసి సరైన ఫలితాలు సాధించడానికి సాపేక్షికంగా ఎక్కువ కాలమే పట్టవచ్చు. దేశవ్యాప్త విప్లవోద్యమ తాత్కాలిక వెనకంజ స్థితిలో మరిన్ని ప్రతికూలతలు పెరుగుతున్న స్థితిలో, ఈ స్థితిని అధిగమించేందుకు ప్రజల్లో రాజకీయ కృషిని ప్రధానం చేస్తూ, సాపేక్షికంగా దీర్ఘకాలం పాటు బహిరంగ, చట్టబద్ధ పోరాట, నిర్మాణ రూపాలను ఉపయోగించుకుని విప్లవోద్యమాన్ని నడపాల్సి ఉంటుంది. పార్టీ రహస్యంగా ఉంటూనే ఈ కృషిని కొనసాగించడంలో పట్టు సాధించాలి. ఈ కృషి ద్వారానే పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటన, విప్లవోద్యమం అజేయమైన శక్తిగా నిలబడతాయి.

తాత్కాలిక వెనకంజలోని ఉద్యమం మరింత ప్రతికూలతలోకి నెట్టబడకుండా, దెబ్బతినిపోకుండా ఉండేందుకు పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలను, విప్లవోద్యమాన్ని

కాపాడుకోవాలని నిర్ణయించుకున్నాం. అందుకోసం నేటి స్థితిలో మనం చేసే రాజకీయ నిర్మాణ సైనిక కృషి, మన కార్యాచరణ దిశ, పని విధానం ఎలా వుండాలో మరోసారి సంక్షిప్తంగా చెప్పుకుందాం.

ఉద్యమాలు తాత్కాలిక వెనకంజ వేసినపుడు ప్రజల్లోని మధ్యస్థ, వెనకబడిన సెక్షన్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనడానికి వెనకాముందాడుతారు. వర్గపోరాటంలో, గెరిల్లాయుద్ధంలో వారి సమరశీల భాగస్వామ్యం సాపేక్షికంగా తగ్గుతుంది. ప్రజా శత్రువులు, దోపిడిదార్లు ప్రజలను తీవ్రమైన దోపిడీ పీడనలకు గురి చేస్తారు. రాజ్యం దన్నుతో (ప్రస్తుతం కార్పెట్ సెక్యూరిటీ దన్నుతో) పోలీసు ఇన్ఫార్మర్లు సాపేక్షికంగా ఎక్కువ సంఖ్యలో తయారు కావడమే కాకుండా కౌంటర్ గెరిల్లా ఆపరేషన్స్ లో వారి పాత్ర పెరుగుతుంది. దీంతో శత్రు సాయుధ బలగాలు చేపట్టే కౌంటర్ గెరిల్లా ఆపరేషన్స్ లో పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాలు సాపేక్షికంగా నష్టపోయే అవకాశాలు పెరుగుతాయి. ప్రజాపునాది తగ్గడంతో ఆర్థిక వనరులు, యుద్ధ వనరులు తగ్గుతాయి. పార్టీ, పీ.ఎల్.జీ.ఏ.లోకి రిక్రూట్ మెంట్ తగ్గుతుంది. వీటన్నిటి ఫలితంగా గెరిల్లాయుద్ధ తీవ్రత సాపేక్షికంగా తగ్గుతుంది. వీటిని గమనంలో ఉంచుకుని, ఈ స్థితిని మార్చడానికి తోడ్పడేలా ఈ కాలమంతటా, స్వీయాత్మక బలగాల, నాయకత్వ శక్తుల రక్షణకు ప్రాధాన్యతనీయాలి. పార్టీ రహస్యంగా ఉంటూనే బహిరంగ–చట్టబద్ధ పోరాట, నిర్మాణ రూపాలకు ప్రాధాన్యతనిచ్చి పని చేయాలి. చిన్న, వికేంద్రీకృత చర్యల ద్వారా శక్తి మేరకు గెరిల్లాయుద్ధాన్ని కొనసాగించాలి. ఈ కాలమంతా మాస్ వర్క్ చేసే యూనిట్లయినా, కంబాట్ యూనిట్లయినా ఆపరేషనల్ యూనిట్లుగా చిన్న ఫార్మేషన్లుగా (టీములుగా, సెక్షన్లుగా) ఉండాలి. పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలను సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా, సైనికంగా సంఘటితం చేసుకునే కృషికి ప్రాధాన్యతనీయాలి, ఉన్నత స్థాయి నిర్మాణాలకు వెళ్లకూడదు. అనుకూలతలున్న కాలాల్లో చేసినట్లుగా ఏకకాలంలో అనేక పనులు చేయలేము. కాబట్టి పార్టీ, పీ.ఎల్.జీ.ఏ.లోని ప్రతి యూనిట్ , ప్రతి నాయకత్వ కామ్రేడ్ ప్రాధాన్యత కలిగిన పనులే చేయాలి. నాయకత్వం సహా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. యూనిట్లు అన్నీ ప్రతి రోజూ కదలికలో ఉండాలి. క్యాంపింగ్ పద్ధతి విడనాడాలి, స్థలమార్పిడి పద్ధతిని అమలు చేయాలి. మనం చేసే పనులన్నింటిలో రహస్యాన్ని పాటించాలి, బహిరంగ పని పద్ధతులను విడనాడాలి. సామ్రాజ్యవాద, సీబీబీ, భూస్వామ్య వర్గాల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరాన్ని గుర్తింపజేస్తూ ప్రజలను రాజకీయంగా జాగృతం చేయడానికి రాజకీయ కృషిని తీవ్రతరం చేయాలి. దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా రాజకీయ దాడి (పొలిటికల్ అఫెన్సివ్) ని కొనసాగించాలి.

పీబీ/సీసీ విడుదల చేస్తున్న ఈ సర్క్యులర్ ఆధారంగా పార్టీ యూనిట్లు వున్న ప్రతీ చోటా రాష్ట్రాల వారీగా, జిల్లాల వారీగా, ఏరియాల వారీగా ఉద్యమ స్థితిని అంచనా వేసుకుని, వస్తుగత స్థితి, స్వీయాత్మక స్థితిలోని అనుకూల, ప్రతికూలతలను అంచనా వేసుకుని తక్షణ కర్తవ్యాలను, ఆ

కర్తవ్యాల సాధనకు తగిన ఎత్తుగడల్ని రూపొందించుకుని మావోయిస్టు పని శైలితో పని చేయాల్సిందిగా కోరుతున్నాం. అనుభవాల నుండి, వైఫల్యాల నుండి నేర్చుకుంటూ ఓపిక, సహనంతో ప్రజల్లో రాజకీయ, నిర్మాణ కృషి చేయడం ద్వారా మనం ఈ స్థితిని మార్చగలుగుతాం.

మారిన సామాజిక పరిస్థితులను, వ్యూహాత్మక ప్రాంతాల స్వభావంలో కలుగుతున్న మార్పులను, పట్టణాల్లో, మైదానాల్లో, అటవీ ప్రాంతాల్లో విప్లవ ప్రతిఘాతకత్వం సంఘటితపడిన పరిస్థితిని, ఉద్యమ ప్రాంతాల్లో కార్పెట్ సెక్యూరిటీ సంఘటితపడిన స్థితిని, నగరీకరణ (అర్బనైజేషన్) పెరుగుతున్న అంశాన్ని గమనంలో ఉంచుకుని వ్యూహాత్మక దృష్టితో విప్లవోద్యమాన్ని కాపాడుకుని, పెంపొందించే కర్తవ్యాల సాధనకు పూనుకుందాం.

2018 నుంచి కొనసాగుతున్న విప్లవోద్యమ తాత్కాలిక వెనకంజ స్థితి మరింత ప్రతికూలతగా మారుతున్న స్థితిలో మనం తక్షణ కర్తవ్యాలను మార్చుకుంటున్న సందర్భంగా ఒక సెక్షన్ లో నిరాశ తలెత్తవచ్చు. ఈ స్థితిని అధిగమించే కృషి పట్ల ఆత్మవిశ్వాసం లోపించవచ్చు. అయితే మార్క్సిస్టులుగా మనమెపుడయినా ఒక ఎంటిటీని, ఒక క్రమాన్ని పరిశీలించేటప్పుడు అందులోని వైరుధ్యాలను, అనుకూల ప్రతికూలతలను, వాటి తక్షణ స్థితిని, భవిష్యత్తు పరిణామాలను పరిశీలిస్తాం. అప్పుడు వాస్తవిక స్థితి పట్ల స్పష్టత, దాని మార్పు, మార్చే క్రమం పట్ల ఆత్మవిశ్వాసం ఏర్పడతాయి. విప్లవాన్ని నడిపే క్రమంలో మనం వస్తుగత, స్వీయాత్మక స్థితిలోని అనుకూల ప్రతికూలతలను రెంటినీ విశ్లేషించుకుంటూ ప్రతికూలతలను అధిగమిస్తూ అనుకూలతలపై ఆధారపడి పురోగమించే పథకాన్ని రూపొందించుకుంటాం. అపుడే ఏకపక్షతకూ, అల్పదృష్టికి గురికాము. ఆ దృష్టితో ప్రస్తుత వస్తుగత, స్వీయాత్మక స్థితిని చూద్దాం.

ప్రపంచంలో, దేశంలో మౌలిక వైరుధ్యాల తీవ్రతను వెన్నంటి ప్రజలు ప్రపంచవ్యాప్తంగా, దేశంలో దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఈ విప్లవానుకూల పరిస్థితి తాత్కాలిక వెనకంజను అధిగమించి పురోగమించడానికి ప్రాతిపదికగా, వనరుగా ఉంటుంది. గత దశాబ్దకాలంగా గడ్డు స్థితిని, తాత్కాలిక వెనకంజను అధిగమించడానికి చేసిన వర్గ పోరాట–గెరిల్లాయుద్ధ కృషిలో వివిధ స్థాయిల్లోని ఒక సెక్షన్ స్వీయాత్మక శక్తులు రాటుదేలాయి, ఇప్పటికీ దేశంలో వేలాది పార్టీ కాడర్లు, పీ.ఎల్.జీ.ఏ. యోధులు, ప్రజాసంఘాల కార్యకర్తలున్నారు. నేటి స్థితిని అధిగమించడానికి ఈ స్వీయాత్మక అంశం (సబ్జెక్టివ్ ఫాక్టర్) ప్రాతిపదికగా, వనరుగా ఉంటుంది. ఈ ప్రాతిపదిక, వనరు ఆధారంగా అన్ని రంగాల్లో, అన్ని స్థాయిల్లో రెండవ శ్రేణి నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఈ వస్తుగత, స్వీయాత్మక అనుకూలతల ఆధారంగా విప్లవోద్యమాన్ని శత్రుదాడి నుండి కాపాడుకుని పురోగమింపజేద్దాం.

**అగస్ట్ 2024**

**పొలిట్ బ్యూరో**

**సీపీఐ (మావోయిస్టు)**

★ ★ ★